

# ఎల్లో సింగం
YELLOW SINGAM



డిజిటల్ న్యూస్ పేపర్ || ఎడిటర్ సూర్యచౌదరి

సంపుటి: 1 | సంచిక: 303 | పేజీలు 8 | వెల 4/- | బుధవారం 22 అక్టోబర్ 2025


## యూజర్ ఫ్రెండ్లీగా పౌర సేవలు



- పౌర సేవల్లో టెక్నాలజీ వినియోగంపై సీఎం ఫోకస్
- ఏపీ సెర్చ్ బార్: అన్ని శాఖల సమాచారానికి ఒకే ద్వారం
- సేవలపై డేటా అనలిటిక్స్, టెక్ ఆడిటింగ్ అవసరం
- ఉచిత ఇసుక, డ్రోన్ల వినియోగం, సీసీ కెమెరాల సమీక్ష
- సమగ్ర డేటా లేకు సీఎం ప్రాధాన్యత
- ఆర్టీజీఎస్ సమీక్షలో సీఎం చంద్రబాబు దిశానిర్దేశం

ఫాస్ట్ ట్రాక్ కోర్టులో.. లక్ష్మీ నాయుడు హత్య కేసు

## విచారణ వేగవంతం చేయండి: సీఎం



- ❑ నిందితులకు కఠిన శిక్షే లక్ష్యం
- ❑ గాయపడినవారికీ సహాయం
- ❑ త్వరిత న్యాయమే ప్రభుత్వ ధ్యేయం
- ❑ బాధిత కుటుంబాలకు పరిహారం ప్రకటన
- ❑ శాంతి భద్రతలపై గట్టి చర్యలు: సీఎం చంద్రబాబు

## మహిళల సాధికారత లక్ష్యం



- ◆ డ్వాక్రా ఉత్పత్తులకు గ్లోబల్ మార్కెట్
- ◆ స్టార్‌బక్స్ స్టైల్ అరకు-మిల్లెట్ అవుట్‌లెట్లు: సీఎం ఆదేశం
- ◆ డ్వాక్రా, మెప్మా విభాగాలు ఒకే గొడుగులో
- ◆ 100 క్లస్టర్లు, లక్ష మంది మహిళా పారిశ్రామికవేత్తలు
- ◆ గంటల్లో బ్యాంకు రుణాలు.. వేగవంత ఆర్థిక మద్దతు
- ◆ పీహెచ్డీ ప్రతిభతో డ్వాక్రా మహిళల అభివృద్ధి
- ◆ మార్కెటింగ్, బ్రాండింగ్‌తో ఆదాయం పెంపు
- ◆ సెర్ప్-మెప్మాపై సమీక్షలో సీఎం చంద్రబాబు నాయుడు
- ◆ మెప్మా-మన మిత్ర యాప్ ప్రారంభించిన సీఎం

# శాంతిభద్రతలే అభివృద్ధికి పునాది

- ❑ పెట్టుబడులకు భద్రతే విశ్వాసం - గూగుల్‌కు ఏపీ ప్రాధాన్యం
- ❑ పోలీసుల గౌరవం, సంక్షేమం ప్రభుత్వ బాధ్యత
- ❑ సోషల్ మీడియా నేరాలపై సున్నితంగా స్పందించాలి
- ❑ రాజకీయ ముసుగులో నేరాలు, చిచ్చులకు కఠిన చర్యలు అవసరం
- ❑ డ్రోన్లు-సీసీ కెమెరాలతో అధునాతన పోలీసింగ్
- ❑ ఏపీ పోలీస్ బ్రాండ్‌గా ఎదగాలి: సీఎం పిలుపు
- ❑ మంగళగిరిలో పోలీసు అమరవీరుల సంస్మరణ దినం కార్యక్రమంలో సీఎం చంద్రబాబు



## నేడు యూఏఈకి చంద్రబాబు

- పెట్టుబడుల కోసం 3 రోజుల యూఏఈ పర్యటన
- విశాఖ సమ్మిట్‌కు ప్రపంచవ్యాప్తంగా ఆహ్వానం
- రోడ్ షో, డయాస్పోరా మీట్‌లో సీఎం పాల్గొననున్నారు
- టెక్ భవిష్యత్తుపై దృష్టి - స్పేస్ మ్యూజియం సందర్శన
- యూఏఈలో పారిశ్రామికవేత్తలు, ప్రభుత్వ ప్రతినిధులతో భేటీ
- 3 రోజుల్లో 25 సమావేశాల్లో సీఎం చంద్రబాబు

రాయవరంలో బాణాసంచా పేలుడు

## ఘటనపై ప్రభుత్వానికి నివేదిక

- నిబంధనలు లేని తయారీ కేంద్రాలపై పీడీ యాక్ట్ అమలు చేయండి
- అక్రమ కేంద్రాలపై కఠిన చర్యలకు సీఎం గ్రీన్ సిగ్నల్
- సీసీ కెమెరాలు, ఆన్‌లైన్ ట్రాకింగ్ తప్పనిసరి
- బాణాసంచా పరిశ్రమపై 24ఇ7 కంట్రోల్ రూమ్ పర్యవేక్షణ
- వ్యక్తిగత బీమా లేకుండా ఎవ్వరూ పని చేయరాదు
- మరో రాయవరం జరగకుండా చర్యలు కట్టుదిట్టం
- కుటుంబాలకు రూ.15 లక్షల పరిహారం ప్రకటించిన సీఎం చంద్రబాబు

## ఏపీ సీఫుడ్‌కు గ్లోబల్ పుష్

- లోకేష్ ఆస్ట్రేలియాలో నెట్‌వర్కింగ్
- ఆక్వా ఎగుమతుల్లో ఏపీకి 60% వాటా
- ఆస్ట్రేలియా దిగుమతిదారులతో భాగస్వామ్యాలకు పిలుపు
- నాణ్యత పెంపు కోసం టెక్నాలజీ, ప్రాసెసింగ్‌లో సహకారం
- బయోసెక్యూరిటీ, కోల్డ్‌చైన్ మేనేజ్‌మెంట్‌లో భాగస్వామ్యం
- కలినరీ టూరిజానికి ఏపీ వంటకాలకు ప్రోత్సాహం

**ఆస్ట్రేలియా (సిడ్నీ), అక్టోబర్ 21(ఎల్లో సింగం):**

సీఫుడ్ ఇండస్ట్రీ ఆస్ట్రేలియా (SIA) ప్రతినిధులు, ఆ సంస్థ సీఈవో వెరోనికా పాపకోస్టా, ఎస్ఐఏ ఎంగేజ్ మెంట్ మేనేజర్ జాస్మిన్ కెల్లేలతో రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ సిడ్నీ సమీపాన పారమట్టాలో భేటీ అయ్యారు. సీ ఫుడ్ ఇండస్ట్రీ ఆస్ట్రేలియా (SIA) సీఈవో వెరోనికా పాపకోస్టా మాట్లాడుతూ... 2017 నుండి ప్రారంభమైన SIAలో ఆస్ట్రేలియాలోని వైల్డ్ క్యాచ్, ఆక్వాకల్చర్, సీఫుడ్ ప్రాసెసింగ్ రంగాలకు చెందిన 30వేలకు పైగా వ్యాపారులు సభ్యులుగా ఉన్నారని తెలిపారు. తమ సంస్థ ప్రతి ఏటా ఆస్ట్రేలియా ఆర్థిక వ్యవస్థకు AUD 3.5 బిలియన్ విలువైన వాటాను అందిస్తోందని చెప్పారు. బయో సెక్యూరిటీ, ఎగుమతి పనితీరును మెరుగుపరచేందుకు ప్రభుత్వ, పరిశోధనా సంస్థలతో కలిసి పనిచేస్తున్నట్లు తెలిపారు. మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ.. సముద్ర ఉత్పత్తుల ఎగుమతిలో ఆంధ్రప్రదేశ్ భారత్ లో అగ్రగామిగా ఉంది. దేశం మొత్తమ్మీద ఆక్వా ఉత్పత్తుల ఎగుమతిలో ఏపీ 60శాతానికి పైగా వాటా కలిగి ఉంది, 2024-25లో 7.4 బిలియన్ డాలర్ల (రూ.66 వేలకోట్లు) విలువైన 16.98 మిలియన్ టన్నుల ఆక్వా ఉత్పత్తులు ఏపీ నుంచి విదేశాలకు ఎగుమతి అయ్యాయి. ఆస్ట్రేలియా, ప్రపంచ వ్యాప్తంగా ఉన్న కొనుగోలుదారులతో ఏపీ సముద్ర ఉత్పత్తుల ఎగుమతిదారులను అనుసంధానించేందుకు ట్రేడ్ మిషన్లు, నెట్‌వర్కింగ్ కార్యక్రమాలను చేపట్టండి. భారత సముద్ర ఉత్పత్తుల మార్కెట్ విస్తరణ కోసం ఆంధ్రప్రదేశ్ ఆక్వా పరిశ్రమదారులు, ఆస్ట్రేలియా దిగుమతి దారుల మధ్య భాగస్వామ్యాలను సులభతరం చేయండి.

ఆక్వా ఉత్పత్తుల నాణ్యత, నిల్వ కాలాన్ని పెంచేందుకు ప్రాసెసింగ్, కోల్డ్ చైన్ మేనేజ్ మెంట్, ప్యాకేజింగ్ రంగాల్లో ఆధునాతన సాంకేతిక పరిజ్ఞానాలను పరిచయం చేయండి. పర్యావరణ ప్రభావాన్ని తగ్గిస్తూ ఉత్పాదకతను పెంచేందుకు ఆంధ్రప్రదేశ్‌లో స్థిరమైన ఆక్వా కల్చర్, మత్స్య సంపద నిర్వహణకు ఏపీ ఆక్వా పరిశ్రమదారులతో కలిసి నైపుణ్యాన్ని పంచుకోండి. ఆంధ్రప్రదేశ్ సీఫుడ్ వంటకాలను ప్రోత్సహించి, కలినరీ టూరిజంను ఆకర్షించేందుకు సంయుక్త కార్యక్రమాలు చేపట్టండి. సముద్ర మట్టాల పెరుగుదల, తీవ్రమైన వాతావరణ మార్పుల ప్రభావాలను ఎదుర్కొనేలా ఆంధ్రప్రదేశ్ సీఫుడ్ పరిశ్రమలో నిరోధకశక్తిని పెంచే ప్రాజెక్టులపై కలిసి పనిచేయాలని మంత్రి లోకేష్ కోరారు.

# శాంతిభద్రతలే అభివృద్ధికి పునాది




- పెట్టుబడులకు భద్రతే విశ్వాసం - గూగుల్‌కు ఏపీ ప్రాధాన్యం
- పోలీసుల గౌరవం, సంక్షేమం ప్రభుత్వ బాధ్యత
- సోషల్ మీడియా నేరాలపై సున్నితంగా స్పందించాలి
- రాజకీయ ముసుగులో నేరాలు, చిచ్చులకు కఠిన చర్యలు అవసరం
- డ్రోన్లు-సీసీ కెమెరాలతో అధునాతన పోలీసింగ్
- ఏపీ పోలీస్ బ్రాండ్‌గా ఎదగాలి: సీఎం పిలుపు
- మంగళగిరిలో పోలీసు అమరవీరుల సంస్మరణ దినం కార్యక్రమంలో సీఎం చంద్రబాబు








**అమరావతి, అక్టోబర్ 21(ఎల్లో సింగం):** రాష్ట్రంలో నెలకొన్న శాంతిభద్రతలపై విశ్వాసంతోనే గూగుల్ లాంటి దిగ్గజ ఐటీ సంస్థ ఆంధ్రప్రదేశ్ కు వచ్చిందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వ్యాఖ్యానించారు. శాంతిభద్రతలు ఉంటేనే పెట్టుబడులు సాధ్యమని ఆయన స్పష్టం చేశారు. వాటిని సంరక్షించటంలో పోలీసు శాఖ కీలకపాత్ర పోషించాలని సూచించారు. పోలీస్ అమర వీరుల సంస్మరణ దినం సందర్భంగా మంగళగిరిలోని ఏపీఎస్పీ 6వ బెటాలియన్ గ్రౌండ్ లో నిర్వహించిన కార్యక్రమానికి సీఎం చంద్రబాబు హాజరయ్యారు. ఈ సందర్భంగా భద్రతా దళాల గౌరవ వందనం స్వీకరించారు. పోలీస్ అమర వీరుల స్థూపం వద్ద ముఖ్యమంత్రి నివాళులర్పించారు. పోలీసు సంస్మరణ దినం ఫ్లాగ్ ధరించి.. ఫ్లాగ్ ఫండ్ కు విరాళం ఇచ్చారు. పోలీసుల గౌరవం పెంచటంతో పాటు వారి కుటుంబాల సంక్షేమం చూసే బాధ్యతను ప్రభుత్వం తీసుకుంటుందని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రకటించారు. ఏపీ పోలీస్ అంటే ఓ బ్రాండ్ అని.. దానికి మరింత వన్నె తెచ్చేలా పని చేయాలని సీఎం పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పోలీసులను ఉద్దేశించి ప్రసంగించిన సీఎం ”దేశంలో శాంతిభద్రతల కోసం విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన పోలీస్ అమర వీరులకు నివాళులు అర్పిస్తున్నాను. వారి ఆత్మకు శాంతి కలగాలని భగవంతుణ్ని ప్రార్థిస్తున్నాను. 1959 అక్టోబర్ 21న చైనాపై వీరోచిత పోరాటంలో సీఆర్పీఎఫ్ కు చెందిన 10 మంది జవాన్లు అమరులయ్యారు. వారిని స్మరించుకుంటూ ప్రతీ ఏటా అక్టోబర్ 21న, పోలీస్ అమర వీరుల దినాన్ని నిర్వహించుకుంటున్నాం. వారి త్యాగాలను, బలి దానాన్ని గుర్తు చేసుకుంటూ స్ఫూర్తి పొందుతున్నాం. ఈ సంవత్సరం దేశవ్యాప్తంగా విధి నిర్వహణలో 192 మంది పోలీసులు అమరులయ్యారు. వీరికి నివాళులు అర్పిస్తున్నా ను. ప్రజల రక్షణ కోసం ప్రాణాలను సైతం ఫణంగా పెడుతున్న పోలీసులు అంటే నాకెప్పుడూ గౌరవం. పోలీసులు చేసేది ఉద్యోగం కాదు.. నిస్వార్థ సేవ.” అని అన్నారు.

### ఈగల్- శక్తి బృందాలతో ఆదర్శంగా ఏపీ పోలీస్ శాఖ

“శాంతిభద్రతలు ఉంటేనే అభివృద్ధి సాధ్యం. అప్పుడే సంక్షేమం అందరికీ అందుతుంది. ఉపాధి ఉద్యోగావకాశాలు లభిస్తాయి. అప్పుడే కుటుంబంలో, సమాజంలో సుఖ శాంతులు ఉంటాయి. ఇవన్నీ ఒక దానితో ఒకటి ముడిపడి ఉన్న అంశాలు. సమాజంలో అలజడి ఉంటే పెట్టుబడులు రావు. అందుకే నేను ఎప్పుడూ లా అండ్ ఆర్డర్ పై ఖచ్చితంగా ఉంటాను. తమ పెట్టుబడులు సురక్షితంగా ఉంటాయనే నమ్మకంతో పరిశ్రమలు, కంపెనీలు వస్తాయి. అదే నమ్మకంతో విశాఖలో గూగుల్ పెట్టుబడులు పెట్టింది. విశాఖలో గూగుల్ పెడుతున్న పెట్టుబడులు దేశంలోనే అతి పెద్ద పెట్టుబడి. 15 బిలియన్ డాలర్లతో ఏఐ డేటా హబ్ విశాఖలో ఏర్పాటు చేస్తున్నారు. పెట్టుబడులు వచ్చినప్పుడే అభివృద్ధి జరుగుతుంది. అప్పుడే ఏపీ అన్ని రంగాల్లో ముందుకు వెళ్తుంది. ఏపీ పోలీసులు అంటే ఒక బ్రాండ్. ఫ్యాక్షనిజం, నక్సలిజం, రౌడీయిజంను అణిచి వేయడంలో ఏపీ పోలీసులు ఎంతో పేరు తెచ్చుకున్నారు. పోలీస్ వ్యవస్థ అప్రమత్తంగా ఉండాలి. సిద్ధాంతం పేరుతో, ఆధిపత్యం కోసం, డబ్బుల కోసం నేరాలు చేసే వారు ఉన్నారు. ఇలాంటి నేరాలకు అడ్డుకట్ట పడాలి. నేరాల తీరు మారుతోంది. క్రిమినల్స్ అప్ డేట్ అవుతున్నారు. వారి ఆట కట్టించాలంటే పోలీసు శాఖ కూడా అప్డేట్ అయి ఉండాలి. అందుకే సాంకేతికంగా పోలీసు శాఖను బలోపేతం చేస్తున్నాం. సీసీ టీవీ కెమెరాలు, డ్రోన్లు, ఫోన్ సిగ్నల్స్, గూగుల్ టేకవుట్... ఇలా టెక్నాలజీని విస్తృతంగా ఉపయోగించాల్సిన అవసరం ఉంది. రాష్ట్రంలో ప్రతీ 50 మీటర్లకి ఒక సీసీ కెమేరా ఏర్పాటు చేస్తున్నాం. ఇది పోలీస్ యంత్రాంగానికి మూడో కన్నులా పనిచేస్తుంది. ఎవరు ఎక్కడ ఏ తప్పు చేసినా రికార్డెడ్‌గా పట్టుకునే వీలు కలుగుతుంది. టెక్నాలజీకి అనుగుణంగా శిక్షణ, అధునాతన పోలీస్ స్టేషన్లు, ఈగల్ , శక్తి బృందాల ఏర్పాటుతో రాష్ట్ర పోలీస్ వ్యవస్థ ఆదర్శంగా నిలిచింది. డ్రోన్లతో గంజాయి పంటను గుర్తించి ధ్వంస చేస్తున్నారు. స్మగ్లింగ్‌ను అరికడుతున్నారు. అడవుల్లో డ్రోన్లు ఎగరేసి ఎర్ర చందనం దొంగలను కట్టడి చేస్తున్నారు. ఈ విషయంలో పోలీసు శాఖకు అభినందనలు. డబ్బుల కోసం రౌడీయిజం చేసే ముఠాలుగా మారుతున్న వారిని కట్టడి చేయాలి. తప్పు చేసే వారికి పోలీస్ అంటే భయం ఉండాలి. అప్పుడే నేరాలు తగ్గుతాయి.” అని ముఖ్యమంత్రి అన్నారు.

### రాజకీయ ముసుగు వేసుకుని వస్తున్నారు

“సమాజంలో అశాంతి సృష్టించి...లబ్ది పొందడం కోసం రాజకీయ ముసుగులో కొత్త నేరగాళ్లు తయారయ్యారు . వీళ్లు అసలు క్రిమినల్స్ కంటే ప్రమాదం. మతాలు, కులాల మధ్య చిచ్చు పెడుతున్నారు. సమాజంలో అశాంతిని సృష్టించడానికి రాజకీయ కుట్రలు చేస్తున్నారు. ఫేక్ ప్రచారాలు చేసి ప్రజలను తప్పుదారి పట్టిస్తున్నారు. ఇలాంటి వాటి విషయంలో పోలీసులు మరింత అలెర్ట్ గా ఉండాలి. పాస్టర్ ప్రవీణ్ మరణాన్ని మతాల మధ్య చిచ్చు రేపే ప్రయత్నం చేశారు. దీనికి రాజకీయాన్ని జోడించే ప్రయత్నం చేశారు. ఈ విషయంలో సీసీ కెమెరాలతో వాస్తవాలు బయట పెట్టగలిగాం. జీడీ నెల్లూరు మండలంలో అంబేద్కర్ విగ్రహానికి నిప్పు పెట్టి వేరే వారిపై నెపం నెట్టి రాజకీయ లబ్ధి పొందాలని చూశారు. సీసీ టీవీలు ఉండటంతో నేరస్తులు దొరికారు. లేదంటే జాతీయ స్థాయిలో ఈ అంశాన్ని రచ్చ చేసేవారు. కల్తీ మద్యంపైనా తప్పుడు ప్రచారం చేస్తున్నారు. దోషులు ఏ పార్టీ వారైనా చర్యలు తీసుకోవాలని చెప్పాం. రాష్ట్రంలో ఎవరు చనిపోయినా మద్యంతోనే అని భయభ్రాంతులకు గురి చేస్తున్నారు. సోషల్ మీడియా ద్వారా జరుగుతున్న దుష్ప్రచారం, నేరాలు పోలీసులకు అతి పెద్ద ఛాలెంజ్. ఇష్టానుసారంగా పోస్టులు పెట్టి.. వ్యక్తిత్వ హననానికి పాల్పడుతున్నారు. సోషల్ మీడియాలో పెట్టే అసభ్యకర పోస్టుల విషయంలో చాలా మంది కుమిలిపోతున్నారు. శాంతి భద్రతలకంటే నాకు ఏదీ ముఖ్యం కాదు. ఆడబిడ్డలపై అరాచకం చేస్తే.. అదే చివరి రోజు అనిపించేలా పోలీసులు కఠినంగా ఉండాలి. ప్రజలకు పోలీసులు అండగా ఉండాలి.. ప్రభుత్వం పోలీసులకు అండగా ఉంటుంది.” అని సీఎం స్పష్టం చేశారు.

### పోలీసు వ్యవస్థను బలోపేతం చేస్తున్నాం

“ఆధునికీకరణలో టెక్నాలజీలో పోలీస్ శాఖ ముందుండాలి. నూతన పాలసీలు తీసుకొచ్చాం. గ్రేహౌండ్స్‌ను చాలా పటిష్టంగా తయారు చేశాం. రౌడీయిజం చేయాలనుకున్న వారి గుండెల్లో రైళ్లు పరుగెత్తించాం. సైబర్ నేరాలకు పాల్పడాలంటే భయపడాలి. నేరాల కట్టడి విషయంలో కఠినంగా వ్యవహరించాలి. శాంతి భద్రతల విషయంలో నేను ఏనాడూ రాజీపడలేదు. అందుకే నా పై నక్సలైట్లు క్లైమోర్ మైన్లతో దాడి చేశారు. మనం చేసే పనులే శాశ్వతం. మంచి పనులు చేస్తున్న పోలీస్ శాఖను అభినందిస్తున్నా. పోలీసుల వైద్య సేవలకు 16 నెలల్లో రూ.33 కోట్లు విడుదల చేశాం. మరణించిన 171 మంది పోలీసులకు బీమా కింద రూ.23 కోట్లు అందించాం. ప్రభుత్వ ఉద్యోగుల పట్ల సానుకూలంగా ఉన్నాం. ఒక డీఏ ఇవ్వాలని నిర్ణయించాం. పోలీస్ సోదరులకు ఒక సరెండర్ లీవ్ రెండు విడతల్లో చెల్లిస్తాం. 6,100 కానిస్టేబుల్ నియామకాలను పూర్తి చేశాం. శాఖాపరమైన పదోన్నతులు సకాలంలో వచ్చేలా చర్యలు తీసుకుంటున్నాం. హెల్తీ, వెల్తీ, హ్యాపీ ఏపీ లక్ష్యం కావాలి. దీనికి శాంతి భద్రతలు చాలా ముఖ్యం. విపత్తులు, కరోనా లాంటి మహమ్మారి వంటివి వచ్చినా... ముందుండి ప్రజల కోసం పోలీసులు మొదటి అడుగులు వేశారు. పోలీసులు తమ విధుల కోసం కుటుంబాన్ని సుఖ సంతోషాలను త్యాగం చేస్తున్న పోలీస్ కుటుంబాలకు నమస్కారాలు.”అని ముఖ్యమంత్రి వెల్లడించారు. పోలీసుల అమరవీరుల సంస్మరణ దినం కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన ఫొటో గ్యాలరీని సీఎం సందర్శించారు. ఈ కార్యక్రమంలో హోం మంత్రి వంగలపూడి అనిత, సీఎస్ విజయానంద్, డీజీపీ హరీష్ కుమార్ గుప్తా తదితర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# యూజర్ ఫ్రెండ్లీగా పౌర సేవలు

- పౌర సేవల్లో టెక్నాలజీ వినియోగంపై సీఎం ఫోకస్
- ఏపీ సెర్చ్ బార్: అన్ని శాఖల సమాచారానికి ఒకే ద్వారం
- సేవలపై డేటా అనలిటిక్స్, టెక్ ఆడిటింగ్ అవసరం
- ఉచిత ఇసుక, డ్రోన్ల వినియోగం, సీసీ కెమెరాల సమీక్ష
- సమగ్ర డేటా లేకు సీఎం ప్రాధాన్యత
- ఆర్టీజీఎస్ సమీక్షలో సీఎం చంద్రబాబు దిశానిర్దేశం



**అమరావతి, అక్టోబరు 21(ఎల్లో సింగం):** ప్రభుత్వం అందించే పౌర సేవలన్నీ యూజర్ ఫ్రెండ్లీగా ఉండాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాలు జారీ చేశారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, సేవలు సమర్థంగా ప్రజల్లోకి వెళ్లేలా చూడాలని సీఎం సూచించారు. మంగళవారం సచివాలయంలోని ఆర్టీజీఎస్ కేంద్రంలో ముఖ్యమంత్రి అధికారులతో సమీక్ష నిర్వహించారు. ప్రభుత్వం అందిస్తున్న వివిధ సేవలు, సంక్షేమ పథకాలపై సీఎం చర్చించారు. ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రజలకు సేవలు అందాలని, దీనికోసం టెక్నాలజీ సాయాన్ని తీసుకోవాలని సూచించారు. సమర్ధంగా పౌర సేవలు అందినప్పుడే ప్రజల్లో సంతృప్తి వ్యక్తం అవుతుందని సీఎం అన్నారు. ప్రజల నుంచి సేకరిస్తున్న సమాచారాన్ని డేటా అనలటిక్స్ తో విశ్లేషించుకుని నిర్ణయాలు తీసుకోవాలని సూచించారు. అలాగే ప్రజలకు అందిస్తున్న సేవల విషయంలో టెక్నాలజీ ఆడిటింగ్ కూడా నిర్వహించాలని సీఎం పేర్కొన్నారు. వీటితో పాటు మంత్రులు, అధికారులు ఫైళ్ల క్లియరెన్సుకు ఎంత సమయం తీసుకుంటున్నారన్న అంశాన్ని కూడా బేరీజు వేస్తామని సీఎం తెలిపారు. తద్వారా ఏ స్థాయిలో ఎక్కువ ఫైళ్లు ఉండిపోతున్నాయన్న వివరాలను తెలుసుకుంటామని స్పష్టం చేశారు. ఉచిత ఇసుక సహా వివిధ సేవలు అందిస్తున్న వెబ్ సైట్లు, యాప్ లు ప్రజలకు సులభంగా సేవలందించేలా తీర్చిదిద్దాలని అన్నారు. వివిధ శాఖలకు సంబంధించిన సమాచారాన్ని డేటా లేక్ ద్వారా త్వరలోనే అనుసంధానిస్తామని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. వైద్యారోగ్యం, భూగర్భ జలాలు ఇలా వేర్వేరు రకాలుగా సేకరిస్తున్న సమాచారాన్ని సమర్ధంగా వినియోగించుకోవటం ద్వారా ప్రభుత్వం చేస్తున్న వ్యయాన్ని తగ్గించాల్సి ఉందని ముఖ్యమంత్రి సూచించారు. టెక్నాలజీ వల్ల వచ్చే ప్రయోజనంతో పాటు డేటా విశ్లేషణ ద్వారా ఫలితాలను అంచనా వేయాలని సీఎం సూచించారు. ఏపీలో ఇప్పటి వరకూ 2.10 లక్షల గంటల మేర డ్రోన్ల వినియోగం జరిగిందని.. 77 శాతం మేర వ్యవసాయ అవసరాలకు వినియోగించిన రీత్యా రైతులకు ఎంతమేర వ్యయం తగ్గింది.. అధిక పురుగుమందుల వినియోగం ఏమేరకు తగ్గించారన్న విషయాన్ని కూడా అంచనా వేయాలన్నారు. నేరాల నియంత్రణ, విచారణల్లో సీసీ కెమెరాల వినియోగం ఎంతమేర జరుగుతుందన్న అంశంపైనా సీఎం ఆరా తీశారు. అవేర్ వంటి సాంకేతికత వ్యవస్థ ద్వారా ప్రకృతి విపత్తులతో పాటు వివిధ అంశాల్లో సేకరిస్తున్న సమాచారాన్ని ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చే అంశంపై కూడా సీఎం అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఏపీ ప్రభుత్వంలోని ఏ శాఖ సమాచారం అయినా ప్రజలు తెలుసుకునేందుకు ఏపీ సెర్చ్ బార్ అందుబాటులోకి తీసుకువచ్చినట్టు సీఎంకు అధికారులు వివరించారు.

### ఫాస్ట్ ట్రాక్ కోర్టులో.. లక్ష్మీ నాయుడు హత్య కేసు

# విచారణ వేగవంతం చేయండి: సీఎం

- నిందితులకు కఠిన శిక్షే లక్ష్యం
- గాయపడినవారికీ సహాయం
- త్వరిత న్యాయమే ప్రభుత్వ ధ్యేయం
- బాధిత కుటుంబాలకు పరిహారం ప్రకటన
- శాంతి భద్రతలపై గట్టి చర్యలు: సీఎం చంద్రబాబు



**అమరావతి, అక్టోబరు 21(ఎల్లో సింగం):** కందుకూరులో ఇటీవల హత్యకు గురైన తిరుమలశెట్టి లక్ష్మీనాయుడు కేసును ఫాస్ట్ ట్రాక్ కోర్టు ఏర్పాటు చేసి వేగంగా దర్యాప్తు పూర్తి చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశించారు. హత్య కేసు నిందితులకు కఠినంగా శిక్షపడాలని స్పష్టం చేశారు. సచివాలయంలో హోం మంత్రి వంగలపూడి అనిత, మంత్రి నారాయణ, డీజీపీ హరీష్ కుమార్ గుప్తా, ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావుతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా లక్ష్మీ నాయుడు హత్యను సీఎం తీవ్రంగా ఖండించారు. ఈ ఘటన అత్యంత అమానుషమని, అమానవీయం అని వ్యాఖ్యానించారు. హత్య కేసు విచారణ వేగంగా జరిగేలా ఫాస్ట్ ట్రాక్ కోర్టుకు అప్పగించాలని అన్నారు. కోర్టులో కేసు విచారణ కోసం ప్రత్యేక పబ్లిక్ ప్రాసిక్యూటర్‌ను నియమించాలని ఆదేశాలు ఇచ్చారు.

**రూ.5 లక్షల చొప్పున పరిహారం.. 2 ఎకరాల చొప్పున భూమి**

లక్ష్మీనాయుడు హత్యతో జీవనాధారం కోల్పోయిన కుటుంబాన్ని ఆదుకునేందుకు ప్రభుత్వం పరిహారం ప్రకటించింది. వీరితో పాటు దాడిలో గాయపడిన వారికి కూడా ప్రభుత్వం సాయం ప్రకటించింది.
లక్ష్మీ నాయుడు భార్యకు 2 ఎకరాల భూమి, రూ.5 లక్షల నగదు పరిహారం అందించాలని సీఎం ఆదేశించారు. లక్ష్మీ నాయుడి ఇద్దరు పిల్లలకు 2 ఎకరాల చొప్పున భూమి, రూ.5 లక్షల చొప్పున ఫిక్స్‌డ్ డిపాటిజ్ చేయాలని చంద్రబాబు అధికారులను సూచించారు. అంతే కాకుండా ఇద్దరు పిల్లలను చదివించే బాధ్యతను ప్రభుత్వం తీసుకుంటుందన్నారు. ఇక దాడిలో గాయపడ్డ పవన్, భార్గవ్‌కు కూడా పరిహారం అందించాలని అన్నారు. పవన్‌కు 4 ఎకరాల భూమి, రూ.5 లక్షల నగదుతో పాటు ప్రభుత్వమే వైద్య ఖర్చులు భరిస్తుందని చెప్పారు. భార్గవ్‌కు కూడా రూ.3 లక్షల నగదు, ఆసుపత్రి ఖర్చులు చెల్లించాలని ఆదేశించారు.

**శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే ఉపేక్షించేది లేదు**

రాష్ట్రంలో శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే ఎట్టి పరిస్థితుల్లో ఉపేక్షించేది లేదని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. ఈ తరహా వ్యవహారాల పట్ల ప్రభుత్వం చాలా సీరియస్‌గా ఉంటుందని స్పష్టం చేశారు. శాంతి భద్రతల విషయంలో అత్యంత కఠినంగా వ్యవహరిస్తామని అన్నారు.


# నేడు యూఏఈకి సీఎం చంద్రబాబు

- పెట్టుబడుల కోసం 3 రోజుల యూఏఈ పర్యటన
- విశాఖ సమ్మిట్‌కు ప్రపంచవ్యాప్తంగా ఆహ్వానం
- రోడ్ షో, డయాస్పోరా మీట్‌లో సీఎం పాల్గొననున్నారు
- టెక్ భవిష్యత్తుపై దృష్టి - స్పేస్ మ్యూజియం సందర్శన
- యూఏఈలో పారిశ్రామికవేత్తలు, ప్రభుత్వ ప్రతినిధులతో భేటీ
- 3 రోజుల్లో 25 సమావేశాల్లో పాల్గొననున్న సీఎం చంద్రబాబు

**అమరావతి, అక్టోబరు 21(ఎల్లో సింగం):** విశాఖలో రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించనున్న భాగస్వామ్య సదస్సుకు దేశ విదేశాలకు చెందిన పారిశ్రామిక వేత్తలు, ప్రభుత్వ ప్రతినిధుల్ని ఆహ్వానిస్తోంది. ఈ మేరకు సింగపూర్ దేశంలో గతంలో పర్యటించిన ముఖ్యమంత్రి బృందం.. ఇప్పుడు యూఏఈకి వెళ్లనుంది. నవంబరు 14, 15 తేదీల్లో రెండు రోజుల పాటు నిర్వహించనున్న సీఐఐ భాగస్వామ్య సదస్సు కోసం సీఎం దుబాయ్ లో రోడ్ షో నిర్వహించనున్నారు. అలాగే పర్యటన చివరి రోజున దుబాయ్ లో %ూ్రా చీ=ు% ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న తెలుగు డయాస్పోరా సమావేశంలో సీఎం చంద్రబాబు పాల్గొననున్నారు. ఈ పర్యటనలో భాగంగా యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ లోని దుబాయ్ సహా వివిధ దేశాలకు చెందిన పారిశ్రామిక వేత్తలను, కంపెనీలను, ప్రభుత్వ ప్రతినిధులను విశాఖలో జరగనున్న పెట్టుబడుల సదస్సుకు ముఖ్యమంత్రి ఆహ్వానించనున్నారు. 22 తేదీన ఉదయం హైదరాబాద్ కు 10 గంటలకు చేరుకుని... అక్కడి నుంచి నేరుగా దుబాయ్ కు వెళ్లనున్నారు. భారత కాలమానం ప్రకారం మధ్యాహ్నం 2 గంటలకు దుబాయ్ అంతర్జాతీయ విమానాశ్రయం చేరుకుంటారు. దుబాయ్ చేరుకున్న తొలి రోజు నుంచే ముఖ్యమంత్రి వివిధ పారిశ్రామిక వేత్తలతో భేటీలు నిర్వహించనున్నారు. సీఎం పర్యటించే మూడు రోజుల్లో వీలైనంత మంది పారిశ్రామికవేత్తలను కలిసేలా యూఏఈ పర్యటన ఉండబోతోంది. ప్రభుత్వ ప్రతినిధులతో 3, పారిశ్రామిక వేత్తలతో 14 వన్ టు వన్, రౌండ్ టేబుల్ సమావేశాలు, 2 సైట్ విజిట్స్ 2, మీడియా ఇంటర్వ్యూలు 2, సీఐఐ పీఎస్ రోడ్ షో 1, తెలుగు డయాస్పోరా 1 సహా మొత్తం మూడు రోజుల పాటు 25 సమావేశాల్లో పాల్గొననున్నారు. ఇక ప్రతి రోజూ ఐదారు సమావేశాలు ఉండేలా ముఖ్యమంత్రి యూఏఈ పర్యటన ఉండబోతోంది.

**తొలిరోజు పర్యటనిలా...**

తొలిరోజు పర్యటనలో భాగంగా 22వ తేదీన ఐదు కంపెనీలకు చెందిన పారిశ్రామికవేత్తలతో సీఎం భేటీ కానున్నారు. శోభా గ్రూప్, షరాఫ్ డీజీ, ట్రాన్స్ వరల్డ్ గ్రూప్, లూథా గ్రూప్, దుబాయ్ ఫ్యూచర్ ఫౌండేషన్ సంస్థలకు చెందిన ప్రతినిధులతో సీఎం చంద్రబాబు సమావేశం అవుతారు. వీరితో వన్ టు వన్ సమావేశాలు నిర్వహిస్తారు. వీరితో జరిపే వేర్వేరు భేటీల్లో ఇండస్ట్రీయల్, ఐటీ పార్కులు, లాజిస్టిక్స్, వేర్ హౌసింగ్ సదుపాయాలు, పోర్టులు-షిప్ మేనేజ్మెంట్ వంటి రంగాల్లో పెట్టుబడులపై ఆయా సంస్థల ప్రతినిధులతో సీఎం చంద్రబాబు చర్చించనున్నారు. తొలి రోజు పర్యటనలో ముఖ్యమంత్రి బృందం పలు ప్రాంతాలను సందర్శించ నుంది. మ్యూజియం సందర్శనలో భాగంగా జర్నీ టూ 2071 థీమ్ తో ఉండే స్పేస్ ట్రావెల్ ఎక్స్ పీరియన్స్ సెంటర్ ను సీఎం పరిశీలిస్తారు. అలాగే ఇదే మ్యూజియంలో ఏర్పాటు చేసిన భవిష్యత్ టెక్నాలజీ సొల్యూషన్స్ అనే అంశంపైనా సీఎం అధ్యయనం చేయనున్నారు. ఇక రాత్రికి సీఐఐ భాగస్వామ్య సదస్సుకు సంబంధించిన రోడ్ షోకు ముఖ్యమంత్రి హాజరుకానున్నారు. ఈ రోడ్ షోలో పాల్గొని వివిధ పరిశ్రమల ప్రతినిధులతో సమావేశం నిర్వహించి.. రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టాలని కోరనున్నారు. అలాగే విశాఖలో వచ్చే నెల 14,15వ తేదీల్లో జరగబోయే పెట్టుబడుల సదస్సుకు ఆహ్వానించనున్నారు. చంద్రబాబుతో పాటు మంత్రులు టీజీ భరత్, బీసీ జనార్థన్ రెడ్డి, సీఎం సెక్రటరీ కార్తికేయ మిశ్రా, ఇండస్ట్రీస్ సెక్రటరీ యువరాజ్, ఏపీ ఇడిబి సీఈఓ సాయికాంత్ వర్మ, రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ సీఈఓ ధాత్రిరెడ్డి దుబాయ్ పర్యటనలో పాల్గొననున్నారు.



# మహిళల సాధికారత లక్ష్యం

## - డ్వాక్రా ఉత్పత్తులకు గ్లోబల్ మార్కెట్

- స్టార్‌బక్స్ స్టైల్ అరకు-మిల్లెట్ అవుట్‌లెట్లు: సీఎం ఆదేశం
- డ్వాక్రా, మెప్మా విభాగాలు ఒకే గొడుగులో
- 100 క్లస్టర్లు, లక్ష మంది మహిళా పారిశ్రామికవేత్తలు
- గంటల్లో బ్యాంకు రుణాలు.. వేగవంత ఆర్థిక మద్దతు
- పీహెచ్డీ ప్రతిభతో డ్వాక్రా మహిళల అభివృద్ధి
- మార్కెటింగ్, బ్రాండింగ్‌తో ఆదాయం పెంపు
- సెర్ప్-మెప్మాపై సమీక్షలో సీఎం చంద్రబాబు నాయుడు
- మెప్మా-మన మిత్ర యాప్ ప్రారంభించిన సీఎం







**అమరావతి, అక్టోబరు 21(ఎల్లో సింగం):**

మహిళా సాధికారత కోసం ప్రభుత్వం పూర్తిస్థాయిలో కట్టుబడి ఉందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. మహిళలను ఆర్థికంగా అభివృద్ధి చేసేందుకు ఎన్ని రంగాల్లో అవకాశాలు ఉంటే.. అన్ని రంగాలను ఉపయోగించుకోవాలని సీఎం సూచించారు. రాష్ట్రంలోని డ్వాక్రా సంఘాల ద్వారా మహిళలకు అన్ని రకాల చేయూత ఇవ్వాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. మంగళవారం రాష్ట్ర సచివాలయంలో సెర్ప్, మెప్మా విభాగాలపై ముఖ్యమంత్రి సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్షలో మహిళలను పారిశ్రామికవేత్తలుగా చేసే అంశంపైనా సీఎం చర్చించారు. డ్వాక్రా, మెప్మా సంఘాలు చేపడుతున్న వివిధ కార్యక్రమాలను సీఎంకు అధికారులు వివరించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ..."రాష్ట్రంలోని మహిళలను శక్తిని తిరుగులేని శక్తిగా తీర్చిదిద్దాలి. డ్వాక్రా సంఘాల ఏర్పాటు తర్వాత వాళ్లల్లో చాలా చైతన్యం వచ్చిందని.. వారిలో ఉన్న ప్రతిభ వెలికి తీసేలా అధికారులు కసరత్తు చేయాలని సూచించారు. ఐటీ రంగాన్ని అభివృద్ధి చేస్తే... ప్రస్తుతం ప్రపంచంలో అత్యధిక తలసరి ఆదాయం సాధిస్తున్న వర్గంగా తెలుగువారు ఉన్నారు. డ్వాక్రా సంఘాలను ఏర్పాటు చేసే రోజుల్లో చాలా మంది నిరక్షరాస్యులుగా ఉన్నారు. నిరక్షరాస్యులుగా ఉన్న మహిళల్లో చైతన్యం తెచ్చి అద్భుతాలు సృష్టించాం. ఇప్పుడు మహిళ సంఘాలు రూ.20,739కోట్లను పొదుపు చేయగలుగుతున్నారు..దీనికి రెండింతలు బ్యాంక్ లింకేజీ ద్వారా తీసుకోగలుగుతున్నారు. ఈ స్థాయిలో ఆర్థిక లావాదేవీలు చేయగలిగే సంస్థలు తక్కువ. పైగా మహిళలు తీసుకున్న బ్యాంకు రుణాలను తిరిగి చెల్లించడంలో ముందుంటారు. ఆర్థిక క్రమశిక్షణ పాటించడంలో డ్వాక్రా మహిళలకు మంచి ట్రాక్ రికార్డ్ ఉంది. సుమారు 99 శాతం మందికి పైగా మహిళలు తాము తీసుకున్న బ్యాంకు రుణాలను చెల్లిస్తున్నారు. కేవలం 0.02 శాతం మంది మహిళల మాత్రమే వెనక్కి తగ్గుతున్నారు. ఇంతటి పెద్ద నెట్ వర్క్ ఎక్కడా ఉండదు. దీన్ని మనం సద్వినియోగం చేసుకోవాలి. ప్రస్తుతం వీళ్లు చేస్తున్న పొదుపునకు మించిన స్థాయిలో మరింతగా పొదుపు చేయించడం.. వారిని వ్యాపారులుగా.. పారిశ్రామిక వేత్తలుగా తీర్చిదిద్దడంలో ప్రభుత్వం వైపు నుంచి పూర్తి సహకారం అందించాలి. ఇదే సమయంలో డ్వాక్రా, మెప్మా మహిళల్లో ఉన్న టాలెంట్ గుర్తించాలి. డ్వాక్రా సంఘాలు పొదుపు చేసే మొత్తాలను..వాళు బ్యాంకులోన్ల ద్వారా తీసుకునే రుణాలను ఏ విధంగా వినియోగించుకోవచ్చు... వాటిని మరింత సద్వినియోగం ఎలా చేయవచ్చనే అంశంపై గైడ్ చేయడానికి అవసరమైతే ఫండ్ మేనేజర్‌ను ఏర్పాటు చేసుకునే అంశాన్ని కూడా పరిశీలించాలి." అని సీఎం చంద్రబాబు చెప్పారు.

### స్వయం సహాయక మహిళలకు గంటల్లో బ్యాంకు రుణాలు

"స్వయం సహాయక సంఘాల మహిళలకు బ్యాంకుల్లో రుణాలు ఇచ్చే విషయంలో ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూసుకోవాలి. గంటల్లోనే రుణాలందిస్తామని బ్యాంకర్లు చెబుతున్నారు..ఇది అమలు అవుతుందో లేదో క్షేత్రస్థాయికి వెళ్లి పరిశీలించండి. తీసుకున్న రుణాలతో వ్యాపారం చేసుకునే మహిళలను ప్రోత్సహించండి. వారికి వ్యాపార అవకాశాలు మరింతగా పెరిగేలా డ్వాక్రా సంఘాల ఉత్పత్తులకు మార్కెటింగ్ సౌకర్యం కల్పించేలా అధికారులు చొరవ తీసుకోవాలి. డ్వాక్రా ఉత్పత్తులకు అంతర్జాతీయ స్థాయిలో బ్రాండింగ్ రావాలి. డ్వాక్రా మహిళల్లోని టాలెంట్ గుర్తించడం... స్థానికంగా ఉండే వనరులను సద్వినియోగం చేసుకోవడం.. టెక్నాలజీని ఉపయోగించుకోవడం వంటి అంశాల ద్వారా డ్వాక్రా మహిళల అభివృద్ధికి తోడ్పాటు అందివ్వాలని సూచించారు. పరిశ్రమలు, ఎంఎస్ఎంఈలు, ఫుడ్ ప్రాసెసింగ్, ఫుడ్ బిజినెస్, ఆక్వా, టూరిజం వంటి రంగాల్లో మహిళా ఉత్పత్తులకు ఎలాంటి మార్కెట్ ఉంటుందో అన్వేషించి...వారికి అవకాశాలు కల్పించాలి. ఈ మేరకు రాష్ట్ర వ్యాప్తంగా 100 వరకు ప్రొడెక్ట్ క్లస్టర్లు ఏర్పాటు చేసుకోవాలి. ప్రస్తుతం డ్వాక్రా మహిళల తలసరి ఆదాయం రూ.1,45,000గా ఉంది. ఇది మరింతగా మెరుగయ్యేలా చర్యలు తీసుకోవాలి. ఐటీని ప్రమోట్ చేశాను..దాన్ని అందిపుచ్చుకున్న వారు అత్యధిక తలసరి ఆదాయంతో ఉన్నారు. అలాగే డ్వాక్రా సంఘాలను ప్రారంభించాను.. మహిళల్లో సాధికారత తెచ్చే ప్రయత్నం చేశాను. కానీ డ్వాక్రాసంఘాలు ప్రారంభించే నాటికి చాలా మంది నిరక్షరాస్యులుగా ఉన్నారు. అయినా ఆ సంఘాల ద్వారా వారు అభివృద్ధి చెందారు కానీ... వారు పారిశ్రామిక వేత్తలుగా, వ్యాపారస్తులుగా ఎగదాల్సిన అవసరం ఉంది. ప్రస్తుతం ప్రభుత్వం ఆ దిశగా కృషి చేస్తోంది. లక్ష మంది మహిళా పారిశ్రామిక వేత్తలను తయారు చేసే దిశగా అడుగులు వేస్తోంది. డ్వాక్రా మహిళలతో ఎంఎస్ఎంఈలు స్థాపించేలా అధికారులు డ్వాక్రా మహి"ళల అభివృద్ధికి కృషి చేయాలి." అని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు.

### స్టార్ బక్స్ తరహాలో అరకు కాఫీ-మిల్లెట్ల అవుట్ లెట్లు

"అరకు కాఫీ-మిల్లెట్లు ఈ రెండింటి కాంబినేషన్లో అవుట్ లెట్లు ఏర్పాటు చేసే ఆలోచన చేయండి. స్టార్ బక్స్ తరహాలో ఈ అవుట్ లెట్ల డిజైనింగ్ ఉండాలి. ఈ మేరకు చర్యలు తీసుకోవాలి. మునగాకుతో ఉత్పత్తులు చేయొచ్చు... మహారాష్ట్ర బ్యాంబూ మిషన్ పాలసీ తెచ్చింది.. దీనిపై అధ్యయనం చేయండి.

డ్వాక్రా మహిళలతో ఈ ఉత్పత్తులు చేయిద్దాం. ఆక్వా రంగంలో రాష్ట్రానికి ఎక్కువ అవకాశాలు ఉన్నాయి. సీవీడ్ కల్చర్ ప్రమోట్ చేద్దాం. గుర్రపు డెక్కతో ఉత్పత్తులు చేయవచ్చు. అన్నింటిని ఇంటిగ్రేట్ చేసుకుని చేయండి. డ్రోన్లను ఎగరేయడం మొదలుకుని ఎగ్ కార్ట్, ఆక్వా కార్ట్, మిల్లెట్ కార్ట్ వంటివి ప్రయోగాత్మకంగా చేపట్టండి. డ్వాక్రా సంఘాల్లో కూడా పీహెచ్డీ చేసిన మహిళలు ఉన్నారు.. వారిని గుర్తించి.. వారి సేవలను కూడా ఉపయోగించుకోవచ్చు. టూరిజం రంగం హోం స్టేలను ఏర్పాటు చేస్తోంది... వీటిల్లో డ్వాక్రా సంఘాలు వచ్చేలా చూడండి." అని ముఖ్యమంత్రి చెప్పారు.

### మెప్మా-మన మిత్ర యాప్ ఆవిష్కరణ

సమీక్ష అనంతరం మెప్మా-మన మిత్ర యాప్‌ను ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రారంభించారు. ఈ యాప్ ద్వారా మెప్మాకు సంబంధించిన 8 రకాల సేవలను యాప్‌లో అందుబాటులో ఉంచారు. మెప్మా చేపట్టే కార్యక్రమాలు, కార్యకలాపాలను వివరిస్తూ రూపొందించిన అవని వార్షిక సంచికను ఆవిష్కరించారు. ప్రగ్న్యా యాప్‌ను కూడా ముఖ్యమంత్రి ఆవిష్కరించారు. ఈ యాప్ ద్వారా మెప్మా సభ్యులకు వర్చువల్ ట్రైనింగ్ అందిస్తారు. అలాగే రూ.1.25 కోట్లను బ్యాంక్ నుంచి రుణం పొంది వ్యాపారం చేస్తున్న మంగళగిరికి చెందిన మహిళను సీఎం అభినందించారు. ఈ మేరకు ఆమెకు చెక్కును అందించారు. ఈ సమీక్షలో మంత్రులు వర్చువల్‌గా నారాయణ, కొండపల్లి శ్రీనివాస్, సెర్ప్, మెప్మా అధికారులు పాల్గొన్నారు.

## రాయవరంలో బాణాసంచా కేంద్రంలో పేలుడు

# ఘటనపై ప్రభుత్వానికి నివేధిక

- నిబంధనలు లేని తయారీ కేంద్రాలపై పీడీ యాక్ట్ అమలు చేయండి:
- అక్రమ కేంద్రాలపై కఠిన చర్యలకు సీఎం గ్రీన్ సిగ్నల్
- సీసీ కెమెరాలు, ఆన్‌లైన్ ట్రాకింగ్ తప్పనిసరి
- బాణాసంచా పరిశ్రమపై 24x7 కంట్రోల్ రూమ్ పర్యవేక్షణ
- వ్యక్తిగత బీమా లేకుండా ఎవ్వరూ పని చేయరాదు
- మరో రాయవరం జరగకుండా చర్యలు కట్టుదిట్టం
- కుటుంబాలకు రూ.15 లక్షల పరిహారం ప్రకటించిన సీఎం

**అమరావతి, అక్టోబరు 21(ఎల్లో సింగం):**

అంబేద్కర్ కోనసీమ జిల్లా రాయవరంలో బాణా సంచా పేలుడు తయారీ కేంద్రం ఘటనలో మృతుల కుటుంబాలకు ప్రభుత్వం పరిహారం ప్రకటించింది. ఈమేరకు ముఖ్యమంత్రి చంద్రబాబు మృతుల కుటుంబాలకు రూ.15 లక్షల చొప్పున పరిహారాన్ని ఇవ్వాలని అధికారులను ఆదేశించారు. మంగళవారం సచివాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబుకు అధికారులు సురేశ్ కుమార్, ఆకే రవికృష్ణలు ఈ ఘటనపై విచారణ నివేదికను అందించారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈ పేలుడు ఘటనపై విచారణ నిర్వహించామని అధికారులు సీఎంకు వివరించారు. బాణా సంచా తయారీ కేంద్రంతో పాటు పేలుడు పదార్థాలను కూడా అక్కడే నిల్వ ఉంచారని అధికారులు తెలిపారు. ఒకే షెడ్డులో ఒకే చోట 14 మంది కార్మికులు వీటిని తయారు చేస్తున్న సమయంలో ఈ పేలుడు జరిగిందని నివేదికలో పేర్కొన్నారు. బాణా సంచా తయారీలో ఇనుప పరికరాలు వినియోగించటం వల్లే రాపిడికి మంటలు రేగి ఒక్కసారిగా పేలుడు జరిగిందని స్పష్టం చేశారు. ఈ తయారీ కేంద్రంలో ఏమాత్రం నిబంధనలు పాటించలేదని సీఎంకు వివరించారు.

### కంట్రోల్ రూమ్ ద్వారా బాణాసంచా తయారీపై పర్యవేక్షణ

భవిష్యత్తులో ఇలాంటి దుర్ఘటనలు జరగకుండా చర్యలు చేపట్టాలని ముఖ్యమంత్రి అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. బాణా సంచా తయారీ కేంద్రాలకు లైసెన్సు ఇచ్చే ముందు.. ఆ తర్వాత నిబంధనలు పాటిస్తున్నారా లేదా అనేది అధికారులు నిరంతరం తనిఖీ చేయాలని సూచించారు. తయారీ కేంద్రాల వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని.. కంట్రోల్ రూమ్ ద్వారా నిరంతరం పర్యవేక్షణ జరగాలని పేర్కొన్నారు. అలాగే బాణా సంచా తయారీలో వినియోగించే పదార్ధాల కొనుగోళ్లు, తయారీ వివరాలు ఆన్ లైన్ లో ఉండేలా చూడాలని సూచించారు.

నిబంధనలు ప్రకారం లేని తయారీ కేంద్రాలను, ఆథరైజేషన్ లేని వాళ్లనుఎట్టి పరిస్థితుల్లో అనుమతించొద్దని సీఎం స్పష్టం చేశారు. నిబంధనలు ఉల్లంఘిస్తే పీడీ యాక్టు కేసులు పెట్టి కఠినంగా వ్యవహరించాలని ఆదేశించారు. బాణా సంచా తయారీ కేంద్రాలన్నీ నిబంధనల ప్రకారమే ఉండేలా చూడాలని అందులో పనిచేసే వారికి వ్యక్తిగత బీమా తప్పనిసరిగా ఉండాలని సీఎం సూచించారు. ఈ సమీక్షకు హోం మంత్రి అనిత, డీజీపీ హరీష్ కుమార్ గుప్తా ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## మంత్రి గుమ్మిడి సంధ్యారాణిని పరామర్శించిన ఎమ్మెల్యే విజయ్ చంద్ర



**బొబ్బిలి బ్యూరో ఎల్లో సింగం ప్రతినిధి:**
గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మిడి సంధ్యారాణిని ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర మంగళవారం రాత్రి పరామర్శించారు. మంత్రికి ఆరోగ్యం బాగాలేదని సమాచారం తెలుసుకున్న ఎమ్మెల్యే విజయ్ చంద్ర కుటుంబ సభ్యులతో కలిసి సాలూరు వెళ్లి పరామర్శించారు. మంత్రితో మాట్లాడి ఆమె ఆరోగ్య పరిస్థితి గురించి అడిగి తెలుసుకున్నారు.

## దీపావళి వేడుకలలో ఎమ్మెల్యే దగ్గుపాటి

**కుటుంబసభ్యులతో కలిసి వేడుకల్లో పాల్గొన్న దగ్గుపాటి**



**అనంతపురం, అక్టోబర్ 21(ఎల్లో సింగం)**
ఈ దీపావళి ప్రతి ఒక్కరి జీవితాలలో వెలుగులు నింపాలని అనంతపురం శాసనసభ్యులు దగ్గుపాటి ప్రసాద్ ఆకాంక్షించారు. దీపావళి సందర్భంగా హైదరాబాద్ లోని నివాసంలో, తన కుటుంబసభ్యులతో కలిసి దీపావళి వేడుకలలో ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ పాల్గొన్నారు. ఉదయం తన నివాసంలో లక్ష్మీదేవి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆ జగన్మాత ఆశీస్సులతో ప్రతి ఒక్కరిపై ఉండాలని కోరుకున్నారు.

## చిట్వేల్‌లో పాఠశాలలకు సెలవు

**- భద్రతా చర్యలతో హెడ్‌మాస్టర్ ప్రకటన!**

**చిట్వేల్, అక్టోబర్ 21(ఎల్లో సింగం):**
భారీ వర్షాల నేపథ్యంలో విద్యార్థుల భద్రత కోసం చిట్వేల్ మండలంలో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకి బుధవారం సెలవు ప్రకటించారు. ఈ మేరకు హెడ్‌మాస్టర్ బి. దుర్గరాజు అత్యవసర ప్రకటన చేశారు. పై అధికారుల ఆదేశాల మేరకే ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు.

**గోడ కూలే ప్రమాదం - హెచ్చరిక జారీ!**
ఇప్పటికే పాఠశాల ప్రహరీ గోడలో భాగం కూలిపోయిందని, మిగిలిన భాగం కూడా ఏ క్షణమైనా కూలే అవకాశం ఉందని హెచ్చరించారు. విద్యార్థులు, గ్రామస్థులు ప్రహరీ చుట్టూ తిరగొద్దని హెచ్చరిక చేశారు.

**ఇంట్లోనే ఉండండి - జాగ్రత్తగా ఉండండి:**
వర్షం తగ్గేంత వరకూ ఇంట్లోనే ఉండాలని, పెద్ద చెట్ల కింద ఉండవద్దని హెడ్‌మాస్టర్ సూచించారు. ప్రజలు భద్రతా నిబంధనలు పాటించి సహకరించాలని కోరారు.

## నరకాసురుని నాశనమే దీపావళి సందేశం

**- చంద్రబాబు నాయకత్వంలో ప్రజలకు వెలుగులు మళ్లీ కలుగుతున్నాయి: హనుమంతరావు చౌదరి**

**కర్నూలు, అక్టోబర్ 21(ఎల్లో సింగం):**



దీపావళి అనేది చెడుపై మంచికి చిహ్నమని, నరకాసురుడి దుర్మార్గ పాలనకు ముగింపు తెచ్చిన సత్యభామ, శ్రీకృష్ణుని సంఘర్షణ స్ఫూర్తిగా నిలవాలంటూ, తెలుగు దేశం పార్టీ సాంస్కృతిక విభాగం కర్నూలు జిల్లా అధ్యక్షుడు పి. హనుమంతరావు చౌదరి పిలుపునిచ్చారు. ఆయన కుటుంబంతో కలిసి పూల బాణాలు కాల్చుతూ, సంప్రదాయబద్ధంగా దీపావళి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. "ద్వాపర యుగంలో నరకాసురుని తూచెక్కించిన విధంగా, నేటి కాలంలో కూడా చెడుకు అంతం తప్పదు. గత ఐదేళ్ల వైసీపీ పాలనలో రాష్ట్రం నరకాసుర పాలనను ఎదుర్కొంది. ఇప్పుడు మళ్లీ చంద్రబాబు నాయకత్వంలో వెలుగుల దారిలో నడుస్తోంది. ప్రజలందరూ నిజాయితీ, నైతికతతో జీవించి, ఇతరులను గౌరవించాలి," అని అన్నారు.

# పోలీసు అమరవీరుల త్యాగాలు వెలకట్టలేనివి

- **వారి కుటుంబాలకు ప్రభుతం అండగా ఉంటుంది**
- **పోలీసు అమరవీరులకు ఘననివాళి అర్పించిన మంత్రి అచ్చెన్నాయుడు**
- **గత వైసీపీ ప్రభుత్వ కాలంలో గంజాయి, మాదకద్రవ్యాల రవాణా విచ్చలవిడిగా జరిగింది**
- **ప్రజల రక్షణకోసం ప్రాణాలను సైతం పణంగా పెడుతున్నారని తెలిపిన మంత్రి అచ్చెన్న**



**శ్రీకాకుళం, అక్టోబర్ 21(ఎల్లో సింగం):**
ప్రజారక్షణ విధుల్లో ప్రాణాలను సైతం పణంగా పెట్టి శాంతి భద్రతల పరిరక్షణకు కృషి చేస్తున్న పోలీసుల త్యాగం అందరికీ స్ఫూర్తిదాయకమని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు. మంగళవారం జిల్లా పోలీసు కార్యాలయంలో నిర్వహించిన పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవం కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ప్రారంభంలో పోలీసుల గౌరవ వందనం స్వీకరించిన మంత్రి, అనంతరం అమరవీరుల స్థూపం వద్ద పుష్పగుచ్ఛాలు ఉంచి ఘన నివాళులర్పించారు. పోలీసు వ్యవస్థ సమర్థవంతంగా పనిచేస్తేనే ప్రజలు సంతోషంగా జీవిస్తారని ఆయన అన్నారు. విధి నిర్వర్తనలో ప్రాణాలు అర్పించిన పోలీసుల కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. ప్రజల ప్రాణాలు, ఆస్తులు, మానప్రాణాల రక్షణలో పోలీసులు చూపిస్తున్న అంకితభావం అభినందనీయమని పేర్కొన్నారు. సరిహద్దులో దేశాన్ని కాపాడే సైనికులు ఒక ఎత్తైతే, దేశంలో ప్రజల భద్రతను కాపాడే పోలీసులు మరో ఎత్తు అని వ్యాఖ్యానించిన మంత్రి అచ్చెన్నాయుడు, పోలీసుల ధైర్యం, త్యాగం దేశానికి గర్వకారణమని అన్నారు. పోలీసు అమరవీరుల కుటుంబసభ్యులతో మాట్లాడుతూ వారి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్న మంత్రి, వారి త్యాగం ఎప్పటికీ మరువలేనిదని అన్నారు. రాష్ట్ర అభివృద్ధి, ప్రజల శాంతి కోసం పోలీసులు అహర్నిశలు కృషి చేస్తున్నారని, వారి సేవలు ప్రజాస్వామ్య బలానికి పునాది అని పేర్కొన్నారు. మన రాష్ట్ర పోలీసు వ్యవస్థ పనితీరుపై గర్వపడుతున్నానని తెలిపారు. నక్సలిజం అరికట్టడంలో, గంజాయి మరియు మాదకద్రవ్యాల రవాణాను నియంత్రించడంలో పోలీసుల పాత్ర ప్రశంసనీయమని అన్నారు. గత వైసీపీ ప్రభుత్వ కాలంలో గంజాయి, మాదకద్రవ్యాల రవాణా విచ్చలవిడిగా జరిగిందని విమర్శించారు. మాదక ద్రవ్యాల వాడకం వలనే మహిళలపై అఘాయిత్యాలు, అపహరణలు, రోడ్డు ప్రమాదాల వంటివి జరుగుతున్నాయని , వీటిని అరికట్టడంలో ప్రత్యేక దృష్టి సారించాలని పోలీసు అధికారులను సూచించారు. సైబర్ క్రైమ్‌పై ప్రజల్లో అవగాహన పెంచుతూ, టెక్నాలజీ సాయంతో నేరస్తులను పట్టుకోవాలన్నారు. ఏ ప్రగతి జరగాలన్నా పోలీసులే కీలకం. రాత్రింబవళ్లు కష్టపడే పోలీసు సిబ్బందికి నా మనఃపూర్వక అభినందనలు అని మంత్రి అచ్చెన్నాయుడు పేర్కొన్నారు.

***ఉద్యోగుల సంక్షేమానికి అధిక ప్రాధాన్యత***
ఉద్యోగులకు ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తుందని వారి సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు.రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగులేక పోయిన డీఏ కూడా ఇవ్వడం జరిగిందని అన్నారు. రాష్ట్రాభివృద్ధిలో ఉద్యోగులది కీలక పాత్రని పేర్కొన్నారు. గంజాయి నిర్మూలనలో జిల్లా ప్రథమ స్థానంలో ఉండడం అభినందనీయం అన్నారు. ఈ సందర్భంగా పోలీసులను అభినందనలు తెలిపారు. రాష్ట్ర 6,300 పోలీస్ కానిస్టేబుల్ పోస్టులకు నియామకం చేపట్టామని చెప్పారు. ఈ సందర్భంగా పోలీసులు ఓపెన్ హౌస్ ప్రారంభించారు.
ఈ కార్యక్రమంలో శ్రీకాకుళం శాసన సభ్యులు గొండు శంకర్, ఎచ్చెర్ల శాసన సభ్యులు ఎన్. ఈశ్వరరావు, పార్లమెంటు సభ్యులు కలిశెట్టి అప్పలనాయుడు, జిల్లా కలెక్టర్ స్వప్నల్ దినకర్ పుండ్కర్, ఎస్పీ మహేశ్వర్ రెడ్డి, అధికారులు పాల్గొన్నారు

# కార్తీక మాసంలో గుండాల కోనకు భక్తుల రాకపోకలు

**- భద్రతతో పాటు భక్తి శుభసందేశం**

**చిట్వేల్, అక్టోబర్ 21 (ఎల్లో సింగం ప్రతినిధి):**
చిట్వేల్ మండలం పెద్దూరు సమీపంలోని గుండాల కోన శైవక్షేత్రం కార్తీక మాసం ప్రారంభంతో భక్తుల రాకకు సిద్ధమవుతోంది. శ్రీ గుండాలేశ్వర స్వామి ఆలయంలో కార్తీక సోమవారాల సందర్భంగా వేలాది మంది భక్తులు తరలివచ్చే అవకాశం ఉందని ఆలయ కమిటీ పేర్కొంది.



శేషాచలం అడవుల మధ్య ఉన్న ఈ పవిత్ర క్షేత్రం, ప్రకృతి రమణీయతతోనూ, ఆధ్యాత్మిక శాంతితోనూ ప్రసిద్ధి చెందింది. ఇక్కడ ఉన్న జలపాతం వద్ద స్నానం చేసి, గుండాలలో స్నానాలు ఆచరించి స్వామివారి దర్శనం చేస్తే సకల పాపాలు నశిస్తాయని భక్తుల విశ్వాసం. పసుపు గుండం, చదును గుండం వంటి ఏడు పవిత్ర గుండాలు ఇక్కడ ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తాయి.


**అటవీ మార్గం - జాగ్రత్తలతో ప్రయాణించండి**
పెద్దూరు నుండి క్షేత్రం దాకా 8 కిలోమీటర్ల ట్రెక్కింగ్ మార్గం ఉండటంతో, భక్తులు అప్రమత్తంగా ఉండాలని కమిటీ కోరింది. రాళ్ల మార్గం, కొండలు ఉండటంతో పాదయాత్రల సమయంలో జాగ్రత్త అవసరం. సమూహంగా ప్రయాణించడం ఉత్తమం.

**జలపాతం వద్ద అప్రమత్తత అవసరం**
వర్షాకాలం ముగిసినా, గుండాలు లోతుగా ఉండడం వల్ల నీటిలో దిగేటప్పుడు భక్తులు అప్రమత్తంగా ఉండాలని విజ్ఞప్తి చేశారు. పిల్లలు, వృద్ధులు గుండాలలోకి లోతుగా వెళ్లకుండా చూడాలని, స్థానిక వాలంటీర్ల సహకారం తీసుకోవాలని సూచించారు.

**శాంతియుత భక్తి వాతావరణం కోసం సహకారం**
అధ్యాత్మికతకు, ప్రకృతిని ఆస్వాదించడానికి గొప్ప అవకాశంగా మారుతున్న గుండాల కోన పుణ్యక్షేత్రానికి భక్తులు భద్రతా నిబంధనలు పాటిస్తూ భక్తిశ్రద్ధలతో రావాలని ఆలయ కమిటీ పిలుపునిచ్చింది.

# ఎమ్మెల్యేను మర్యాదపూర్వకంగా కలిసిన ట్రాన్స్ కో డీఈఈ

**బొబ్బిలి బ్యూరో ఎల్లో సింగం ప్రతినిధి:**
బొబ్బిలి ట్రాన్స్ కో డీఈఈగా యాండ్రాపు శ్రీనివాసరావు మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. అనంతరం ట్రాన్స్ కో డీఈ ఈ యాండ్రాపు శ్రీనివాసరావు బొబ్బిలి కోటలో స్థానిక ఎమ్మెల్యే బేబినాయన ను మర్యాదపూర్వకంగా కలిశారు.ఏపీ ట్రాన్స్ కో, బొబ్బిలి నూతన డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరుగా భాద్యతలు స్వీకరించిన యాం డ్రాపు శ్రీనివాసరావు బొబ్బిలి పట్టణంలో గ ల 132/33 కేవీ, 220/132 కేవీ, పార్వతీ పురం మరియు సాలూరులో గల 132/33 కేవీ సబ్ స్టేషన్లకు ఇన్ ఛార్జ్ గా వ్యవహరి స్తారు.నూతన డీఈఈ శ్రీనివాసరావు తో ఎమ్మెల్యే బేబినాయన మాట్లాడుతూ విద్యు త్ అంతరాయం కలగకుండా వినియోగదా రులకు నాణ్యమైన విద్య సరఫరా అందజే యాలని ఎమ్మెల్యే బేబినాయన ఆదేశించారు.



# దీపావళి - చెడుపై మంచి విజయానికి ప్రతీక

**రంగన్నగూడెంలో సంప్రదాయ గంగిరెద్దుల మేళంలో పాల్గొన్న ఎడమకాలువ వైస్ చైర్మన్ ఆళ్ళ వెంకట గోపాలకృష్ణారావు**

**విజయవాడ, అక్టోబర్ 21:**
గత వైసీపీ విధ్వంస పాలన అనే చెడుపై, ఎన్డీఏ కూటమి ప్రభుత్వం సాధించిన విజయమే అసలైన దీపావళి అని నాగార్జునసాగర్ ఎడమకాలువ ప్రాజెక్టు కమిటీ వైస్ చైర్మన్ ఆళ్ళ వెంకట గోపాలకృష్ణారావు తెలిపారు. బాపులపాడు మండలం రంగన్నగూడెంలో దీపావళి సందర్భంగా జరిగిన సంప్రదాయ గంగిరెద్దుల మేళంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా కళాకారులను సన్మానించిన ఆయన, ఎన్డీఏ ప్రభుత్వం 16 నెలల పాలనలో ప్రతి వర్గానికి సంక్షేమం, అభివృద్ధి అందించిందని పేర్కొన్నారు. ఎన్టీఆర్ భరోసా, తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ, ఉచిత గ్యాస్, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, అన్న క్యాంటీన్లు వంటి పథకాలతో రాష్ట్రంలో వెలుగుల పండుగ వాతావరణం నెలకొందన్నారు. అమరావతి, పోలవరం పనులు వేగంగా సాగుతున్నాయనీ, గన్నవరం నియోజకవర్గాన్ని మోడల్ గా అభివృద్ధి చేయడం జరుగుతోందని, ప్రజల మద్దతుతో ఈ మంచి పాలన కొనసాగాలని ఆయన పిలుపునిచ్చారు.



# ప్రజా సమస్యలు పరిష్కారానికే ప్రజా దర్బార్

**- ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర**



**బొబ్బిలి బ్యూరో ఎల్లో సింగం ప్రతినిధి:-**

ప్రజలు విన్నవించే ప్రతి సమస్యను పరిష్క రించడానికి ఈ ప్రజా దర్బార్ ను నిర్వహిం చడం జరుగుతుందని పార్వతీపురం ఎమ్మె ల్యే బోనెల విజయ్ చంద్ర అన్నారు.మంగళ వారం ఎమ్మెల్యే టీడీపీ పార్టీ కార్యాలయం లో నిర్వహించిన ప్రజాదర్బార్ లో ప్రజలు ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర కు పలు సమస్యలపై వినతి పత్రాలు అందించారు. అలాగే పార్వతీపురం నియోజకవర్గంలో గల సీతానగరం, బలిజిపేట, పార్వతీపురం మండలం, పట్టణానికి సంబంధించిన పలువురు ఇల్లు, పెన్షన్లు, రేషన్ కార్డులు, రోడ్లు, కాలువలు, ఎలక్ట్రికల్, బదిలీలు, గ్రామాలకు బస్సు సౌకర్యం, పలు సమస్య లపై వినతలు అందించారు. తక్షణ పరిష్కా రానికి ఈ వినతులను పరిశీలించి సంబంధి త అధికారులను ఎమ్మెల్యే బోనెల విజయ్ సూచించారు..

# బ్రాహ్మణుల కోసం జాబ్ మేళా పోస్టర్ ఆవిష్కరణ

**- బొబ్బిలి ఎమ్మెల్యే బేబినాయన**

**బొబ్బిలి బ్యూరో ఎల్లో సింగం ప్రతినిధి:**

ప్రజలు విన్నవించే ప్రతి సమస్యను పరిష్క రించడానికి ఈ ప్రజా దర్బార్ ను నిర్వహిం చడం జరుగుతుందని ఎమ్మెల్యే బేబినాయ న అన్నారు. మంగళవారం బొబ్బిలి కోటలో ప్రజాదర్బార్ ను నిర్వహించారు.బొబ్బిలి పట్టణ టీడీపీ నాయకులు, నాలుగు మండ లాల నాయకులు, ప్రజాప్రతినిధులు తమ పరిధిలో ఉన్న సమస్యలను మరియు కొం దరు నియోజకవర్గ ప్రజలు తమ సమస్యల ను ఎమ్మెల్యే బేబినాయన దృష్టికి తీసుకురా గా, సంబంధిత అధికారులతో మాట్లాడి వెం టనే పరిష్కరించే దిశగా చర్యలు చేపట్టాల ని ఎమ్మెల్యే బేబినాయన ఆదేశించారు.ఈ కార్యక్రమంలో భాగంగా, బొబ్బిలి ఏఎంసీ కళాసీ సంఘం సభ్యులు పురపాలక చైర్మన్ రాంబర్కి శరత్ బాబు తో కలిసి వచ్చి ఎమ్మె ల్యే బేబినాయన కు వారి సమస్యలు విన్న వించగా, సంబంధిత అధికారితో మాట్లాడి తక్షణమే పరిష్కరించాలని సూచించారు. అనంతరం, పేద బ్రాహ్మణ విద్యార్థుల





కోసం ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ సంఘ సమాఖ్య వారు ఏర్పాటు చేయనున్న జాబ్ మేళా పోస్టరును ఎమ్మెల్యే బేబినాయన ఆవిష్కరించారు.

# ఏపీ బ్రాహ్మణ సేవా సంఘసమాఖ్య సేవలు ప్రశంసనీయం

**- ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర**



**బొబ్బిలి బ్యూరో ఎల్లో సింగం ప్రతినిధి:-**

ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ సేవాసంఘ సమాఖ్య సమాజానికి అందిస్తున్న సేవలు ప్రశంసనీ యమని ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర అన్నారు. సమాఖ్య ఆద్వర్యంలో డిసెంబరు 13న గుంటూరు హిందు ఫార్మసీ కళాశాల లో నిర్వహించనున్న మెగా జాబ్ మేళా గోడపత్రికను మంగళవారం పార్వతీపురం టీడీపీ కార్యాలయంలో నిర్వాహకులతో కలి సి ఎమ్మెల్యే విజయ్ చంద్ర ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆ సామాజిక వర్గానికి భవిష్యత్తులో మంచి ఉద్యోగాలు కల్పించాలనే సంకల్పంతో ఆంధ్ర ప్రదేశ్ బ్రాహ్మణ సేవా సంఘసమాఖ్య చేప ట్టిన ఈ మంచి కార్యక్రమం విజయవంతం కావాలని ఆకాంక్షిస్తున్నట్లు తెలిపారు. భవిష్యత్తులో మరిన్ని కార్యక్రమాలు చేపట్టాలని నిర్వాహకులకు ఎమ్మెల్యే బోనెల సూచించారు. ఈ కార్యక్రమంలో బ్రాహ్మణ సంఘ సభ్యులు పాల్గొన్నారు.

# విద్యార్థుల అనారోగ్యంపై వైసీపీ నేతల తప్పుడు ప్రచారాలు మానుకోవాలి

**గిరిజన సంక్షేమ, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి గుమ్మిడి ఘాటైన వ్యాఖ్యలు**

**బొబ్బిలి బ్యూరో ఎల్లో సింగం ప్రతినిధి:-**

విద్యార్థుల ప్రాణాల వంటి సున్నితమైన అంశాన్ని రాజకీయ లబ్ధి కోసం వక్రీకరిం చడం, అబద్ధాల ప్రచారం చేయడం వైసీపీ నేతల అలవాట్లను ప్రజల్లో గందరగోళం సృష్టించే నాటకాలను మానుకోవాలని మంత్రి గుమ్మిడి సంధ్యారాణి అన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ మీకు 11 అంటే ఇష్టం కనుక 11 మంది చనిపోయార ని చెబుతున్నారు. కానీ నిజం ఏమిటంటే, దురదృష్టవశాత్తు ఇద్దరు విద్యార్థులు మాత్ర మే మృతి చెందారు. ఈ స్థాయి అబద్ధాల ప్రచారం చేయడం బాధాకరం, నిస్సిగ్గు చర్య అని మంత్రి సంధ్యారాణి లేవనెత్తారు.చికి త్స పొందుతున్న విద్యార్థులంతా ఇప్పుడు ఆరోగ్యంగా కోలుకుంటున్నారని మంత్రి సంధ్యారాణి వివరించారు.వైద్యులు ఎటు వంటి ఆందోళన చెందాల్సిన పరిస్థితి లేదని ఇప్పటికే స్పష్టం చేశారని అన్నారు. అయినా వైకాపా నేతలు తప్పుడు కథనాల మీద రా జకీయాలు చేయడం అనైతికమని అన్నా రు.విద్యార్థుల ఆరోగ్యంపై రాజకీయాలు ఆడే బదులు, సీజనల్ వ్యాధులు తగ్గించ డానికి, ఆశ్రమ మరియు గురుకుల పాఠశా లల్లో శానిటేషన్ మెరుగుపరచడంలో సహ కరించాలి గాని. విమర్శలు కాదు అని మం త్రి సంధ్యారాణి సూచించారు.వైకాపా పాల నలో ఐదేళ్లలో 118 మంది విద్యార్థులు ప్రాణాలు కోల్పోయారు. అప్పట్లో మీ ఇద్దరు నేతలు పుష్పశ్రీవాణి, రాజన్న దొరలు ఒక్క విద్యార్థి కుటుంబాన్నైనా పరామర్శించారా? ఒక్క పాఠశాలకైనా వెళ్లారా?" అని మంత్రి సంధ్యారాణి గళమెత్తారు.ప్రభుత్వం ఇప్పు డు ఆశ్రమ, గురుకుల పాఠశాలల్లో విద్యార్థు ల వసతుల మెరుగుదలకు కృషి చేస్తోందని. గతంలో రూ.155 కోట్లు కేటాయిస్తే, ఇటీవల రూ.112 కోట్లు విడుదలయ్యాయి. వీటితో పాఠశాల భవనాలు, బాత్‌రూములు, కిచెన్, బెడ్‌రూమ్ సదుపాయాలు అభివృద్ధి చేస్తామని మంత్రి సంధ్యారాణి తెలిపారు.

సీఎం నారా చంద్రబాబుకు మంత్రి సంధ్యారాణి కృతజ్ఞతలు తెలిపారు. మీ వైకాపా ప్రభుత్వం ఐదేళ్లపాటు విద్యార్థులకు కనీస సదుపాయాలు ఇవ్వలేదు. బట్టలు, కంచాలు, దుప్పట్లు ఇవ్వడమే కాదు, ఆరో గ్యం క్షీణించినా పట్టించుకోలేదు. ప్రజలు మీ నిర్లక్ష్యాన్ని గుర్తించి తిరస్కరించారు, అది ఇ ప్పుడు మీ బాధకు కారణం అని మంత్రి సంధ్యారాణి వ్యంగ్యంగా అన్నారు.ఎస్టీ సబ్ ప్లాన్ నిధులను జగన్ రెడ్డి మళ్లించినప్పటికీ మీరు మాట్లాడలేదు. ఇప్పుడు నాపై విమర్శ లు చేయడం హాస్యాస్పదం. జగన్ ప్రభుత్వం గిరిజన ప్రాంతాల అభివృద్ధిని పూర్తిగా నిర్వీ ర్యం చేసిందిని ఆమె మండిపడ్డారు. 611 మంది విద్యార్థులను చిన్న గదుల్లో పెట్టి గురుకులం ప్రారంభించినది మీరు. కానీ నేను 15 నెలల్లో మీరు చేయలేని అభివృద్ధి చేసి చూపించానని మంత్రి సంధ్యారాణి తెలిపారు.100 రోజుల్లో 100 గ్రామాల్లో రోడ్లు వేయించా. అభివృద్ధి చూడాలంటే సాలూరు రండి, నేనే చూపిస్తా అని మంత్రి వైకాపా నేతలకు సవాల్ విసిరారు.సూపర్ సిక్స్ కార్యక్రమం ప్రజల్లో మహా విజయంగా నిలిచిందని అన్నారు. ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలు ప్రజలకు నచ్చుతు న్నాయి. అందుకే వైసీపీ నేతలు అసూయ తో తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని ఆమె చెప్పారు.గూగుల్ విశాఖకు రావడం దేశవ్యా ప్తంగా ప్రశంసలు తెచ్చుకుంటుంటే, వైసీపీ నే తలు మాత్రం గోగ్గోలు పెడుతున్నారు. ఇది రాష్ట్రానికి అవమానంగా ఉందని చెప్పారు. అభివృద్ధి వార్తలు వినగానే వీరికి మతి భ్రమి స్తుందని వ్యంగ్యంగా పేర్కొన్నారు.మెడికల్ కాలేజీలు కట్టకుండానే వాటి దగ్గర ధర్నాలు చేయడం హాస్యాస్పదం. స్థల సేకరణ కూడా జరగక ముందే 'మేమే కాలేజీ కట్టాం అంటున్నారు. ఇది సిగ్గు లేని రాజకీయం కాదా అని మంత్రి సంధ్యారాణి ప్రశ్నించారు.ప్రజలు తెలివైన వారు, వారు నిజాలు, అబద్ధాలు తెలుసుకుంటారు. తప్పుడు ప్రచారాలతో ప్రజల నమ్మకం పొందలేరు. మా ప్రభుత్వం గిరిజన విద్యార్థుల ఆరోగ్యం, విద్య, సంక్షే మం కోసం కట్టుబడి ఉందని మంత్రి గుమ్మిడి సంధ్యారాణి స్పష్టం చేశారు.మంత్రి సం ధ్యారాణి కి స్వయంగా ఫోన్ చేసి విద్యార్థుల పరిస్థితిని తెలుసుకున్న విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ మంత్రి సంధ్యారాణి చేప ట్టిన తక్షణ చర్యలకు అభినందనలు తెలిపారు.

# కరువు అవుతున్న మానవత్వం !

**- స్పందించిన ఎస్ఐ రమేష్**



**బొబ్బిలి బ్యూరో ఎల్లో సింగం ప్రతినిధి:-**

బొబ్బిలి మున్సిపాలిటీ పరిధిలోని గొల్లపల్లి ఆటో స్టాండ్ వద్ద గుర్తు తెలియని మహిళ స్పృహ తప్పి పడిపోవడంతో, ఆమె మొఖం నిండా రక్తంతో నిండి ఉండడంతో,అక్కడ ప్రజలు ఎవరు ఆమెను పట్టించుకోలేదు.ఆ మార్గంలో వెళ్తున్న బొబ్బిలి టౌన్ ఎస్ఐ రమేష్ వెంటనే ఆమెకు సపర్యాలు చేసి, ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అయితే సకాలంలో వైద్యం అందకపోవడంతో ఆమె ఆసుపత్రికి వెళ్లే లోపే చనిపోయింది.అక్కడ స్థానికులు వెంటనే స్పందించి,ఆమెను ఆసు పత్రికి పంపించు ఉంటే బ్రతికేదని,అక్కడ స్థానికులు ఎవరు కూడా స్పందించకపోవ డం వల్ల ఆమె కొన ఊపిరితో చాలా సేపు అలాగే ఉండి పోయింది, మనుషుల్లో మాన వత్వం రోజురోజుకీ తగ్గిపోతుందని ఎస్ఊ రమేష్ విచారం వ్యక్తం చేశారు.

# సిపిఐ రాష్ట్ర కార్యదర్శి ఈశ్వరయ్య ఎంపిక పట్ల హర్షం.... సిపిఐ

**పార్వతీపురం ఎల్లో సింగం ప్రతినిధి:**



ఆంధ్రప్రదేశ్ సిపిఐ పార్టీ రాష్ట్ర కార్యదర్శిగా గుజ్జుల ఈశ్వరయ్య ఏకగ్రీవంగా ఎన్నికైన సందర్భంగా పార్వతీపురం మన్యం జిల్లా సిపిఐ పార్టీ , సమితి సభ్యులు హర్షం వ్యక్తం చేస్తున్నట్లు పార్వతీపురం సిపిఐ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు ఆర్ వి ఎస్ కుమార్, ఇవి నాయుడు తమ హర్షాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర నూతన కార్యదర్శి ఎన్నికైన ఈశ్వరయ్య కు పార్వతీపురం మన్యం జిల్లా పై పట్టు ఉంది. ఈ జిల్లాలో ఉన్నటువంటి సమస్యల పట్ల అవగాహన కలిగి ఆయన జిల్లా సమితి కార్యవర్గ సభ్యులకు సూచనలు సలహాలు ఇచ్చి ముందుకు నడిచే విధంగా ప్రోత్సహించాలని వారు కోరారు.వీరి తో పాటు ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు సింహాద్రి దుర్గారావు, యూత్ నాయకులు సింహాద్రి. కిరణ్, ఏఐఎస్ఎఫ్ నాయకులు రవి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# విజయనగరంలో టీడీపీకి కొత్త జోష్

**- కమిటీలతో అదితి సమీక్ష**



**విజయనగరం, అక్టోబర్ 21(ఎల్లో సింగం):**

విజయనగరం నియోజకవర్గ పార్టీ కమిటీలతో ఎమ్మెల్యే పూసపాటి అదితి విజయలక్ష్మి గజపతి రాజు సమావేశమయ్యారు. నూతన కమిటీలకు అభినందనలు తెలుపుతూ, పార్టీ బలోపేతం కోసం క్షేత్రస్థాయిలో, సోషల్ మీడియాలో చురుకుగా పనిచేయాలని సూచించారు. సీఎం చంద్రబాబు నాయకత్వంలో జరుగుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు.

# కన్యక చెరువు వద్ద అప్రమత్తంగా ఉండండి

**- పిల్లల భద్రతకు తల్లిదండ్రులు జాగ్రత్త**

**నందలూరు, అక్టోబర్ 21 (ఎల్లో సింగం ప్రతినిధి):**

దీపావళి సెలవులతో కన్యక చెరువు వద్ద పిల్లల కదలికలు పెరిగిన నేపథ్యంలో, తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు. గాంధీనగర్ సమీపంలోని ఈ చెరువులో ఇటీవల భారీ వర్షాల వల్ల నీటిమట్టం పెరిగింది. లోతు తెలియని గుంతలు ప్రమాదానికి దారితీయొచ్చని హెచ్చరిక. గతంలో జరిగిన దుర్ఘటనల్ని గుర్తు చేస్తూ, చెరువుల వద్ద పిల్లలను ఒంటరిగా వదలవద్దని గ్రామ పెద్దలు, ఉపాధ్యాయులు కోరుతున్నారు.



# పోలీస్ అమరవీరుల సేవలు మరువలేనివి

**- ఎమ్మెల్యే విజయ్ చంద్ర**



**బొబ్బిలి బ్యూరో ఎల్లో సింగం ప్రతినిధి:**

పోలీసుల అమరవీరుల సేవలు మరువ లేనవని ఎమ్మెల్యే విజయ్ చంద్ర అన్నారు. జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళా శాల మైదానంలో పోలీస్ అమరవీరుల సం స్మరణ దినోత్సవం నిర్వహించారు.ఈ కార్య క్రమానికి హాజరైన ఎమ్మెల్యే పోలీస్ అమర వీరులకు ఘన నివాళులర్పించారు. వారి కుటుంబ సభ్యులకు పోలీస్ శాఖ తరపున అందించిన చెక్కులను అందజేశారు.ఈ సం దర్భంగా ఎమ్మెల్యే విజయ్ చంద్ర మాట్లాడు తూ ప్రతి పౌరుడు స్వేచ్ఛగా తిరగలుగుతు న్నారంటే పోలీసు వ్యవస్థ గొప్పతనమే అ న్నారు. సైనికులు దేశాన్ని రక్షిస్తే అంతర్గత శాంతి భద్రతలను పోలీసులు పరిరక్షిస్తున్నా రని వారి సేవలను ఎన్నటికీ మరువలేనని అన్నారు.ఈసందర్భంగా పోలీసులకు గౌరవ వందనాన్ని ఎమ్మెల్యే బోనెల స్వీకరించారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ ప్రభాకర్ రెడ్డి,జిల్లా ఎస్పీ మాధవరెడ్డి, ఏఎస్పీ అంకిత సురాన, పోలీసు అధికారులు పాల్గొన్నారు.

# మహాత్మా గాంధీ జ్యోతిరావు పూలే పాఠశాల విద్యార్థులను అన్ని విధాల ఆదుకుంటాం

**- వచ్చే దీపావళి నాటికి శాశ్వత భవనాన్ని మీకు అందుబాటులోకి తీసుకువస్తా**

**- విద్యార్థులతో దీపావళి వేడుకలు జరుపుకున్న ఎమ్మెల్యే బోనెల విజయచంద్ర**



**పార్వతీపురం ఎల్లో సింగం ప్రతినిధి:**

మహాత్మా గాంధీ జ్యోతిరావు పూలే పాఠశాల అభివృద్ధికి అన్ని విధాల కృషి చేస్తానని, ఈ పాఠశాల శాశ్వత భవన నిర్మాణానికి చర్యలు తీసుకోవడం జరిగిందని పార్వతీపురం ఎమ్మెల్యే బోనెల విజయచంద్ర అన్నారు. సోమవారం స్థానిక జ్యోతిరావు పూలే వసతి గృహంలో ఎమ్మెల్యే కుటుంబ సమేతంగా దీపావళి వేడుకలను జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎప్పటిలాగే ఈ ఏడాది కూడా దీపావళి వేడుకలను మహాత్మా గాంధీ జ్యోతిరావు పూలే పాఠశాలలో వేడుకలు జరుపుకోవడం ఆనందదాయకంగా ఉందన్నారు. తల్లిదండ్రులు లేని విద్యార్థుల మధ్య ఇటువంటి వేడుకలు జరుపుకోవడం ఎంతో సంతోషకరమన్నారు. జ్యోతిరావు పూలే శాశ్వత భవన నిర్మాణానికి 60 లక్షల రూపాయలు మంజూరయ్యాయని, స్థల సేకరణ చేసి, త్వరలోనే పనులు ప్రారంభించడం జరుగుతుందని అన్నారు. వచ్చే దీపావళి నాటికి ఈ భవన నిర్మాణం పూర్తి చేసి అందరికీ అందుబాటులోకి వచ్చే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని హామీ ఇచ్చారు. అనంతరం ఎమ్మెల్యే ఇంటి వద్ద కుటుంబ సభ్యులతో దీపావళి వేడుకలు ఘనంగా నిర్వహించారు.

# జర్నలిస్టులకు రైలు ప్రయాణంలో రాయితీ ఇచ్చి ఆదుకోండి



**నందలూరు, అక్టోబర్ 21(ఎల్లో సింగం ప్రతినిధి)**

ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారదులుగా ఉంటూ ప్రజాస్వామ్యంలో కీలకపాత్ర పోషిస్తున్న జర్నలిస్టులకు రైలు ప్రయాణంలో రాయితీ ఇచ్చి ఆదుకోవాలని అన్నమయ్య ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు రఘురామరాజు రాజంపేట సరస్వతి విద్యా మందిర్ నూతనంగా ఏర్పాటు చేసిన అదనపు గదులు ప్రారంభోత్సవానికి హాజరైన రైల్వే బోర్డు చైర్మన్ ఎంపీ సీఎం రమేష్ కు వినతిపత్రం సమర్పించారు.గతంలో జర్నలిస్టులకు భారతదేశంలో రైలులో ఎక్కడి నుంచి ఎక్కడికైనా రాయితీతో కూడిన ప్రయాణం చేసే సౌకర్యం ఉండేదని కోవిడ్ సమయంలో రాయితీని తీసివేసారని రఘురామరాజు వినతి పత్రంలో పేర్కొన్నారు.రైల్వే బోర్డు చైర్మన్ గా తమ వినతిని పరిశీలించాలని కేంద్ర ప్రభుత్వం దృష్టికి తమ వినతిని తీసుకెళ్లాలని రైలు ప్రయాణంలో రాయితీని తిరిగి పునరుద్ధరించే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.ఇందుకు ఎంపీ సీఎం రమేష్ స్పందిస్తూ మీ వెనతిని కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్తానని సమస్య పరిష్కరించేందుకు సానుకూలంగా స్పందిస్తానని పేర్కొన్నారు.

# చెత్తకుప్పల్లో చిట్వేల్ బస్టాండ్

**- పందుల సంచారం, దుర్గంధంతో ప్రయాణికుల నరకయాతన**

**చిట్వేల్, అక్టోబర్ 21 (ఎల్లో సింగం ప్రతినిధి):**

చిట్వేల్ పట్టణంలోని కొత్త బస్టాండ్ ఇప్పుడిది ప్రయాణ కేంద్రంగా కాక, చెత్తకుప్పగా మారిందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. చుట్టూ పేరుకుపోయిన చెత్త, నిలిచిన మురుగునీరు, దుర్గంధం, దోమల బెడదతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

**పందుల సంచారం - భయంకర దృశ్యం**

బస్టాండ్ ఆవరణలో పందులు స్వేచ్ఛగా సంచరిస్తుండడం, వాటి వల్ల వ్యాధుల వ్యాప్తికి అవకాశం ఏర్పడుతుండటంతో ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. సాధారణంగా ప్రయాణికులకు వసతులు కల్పించాల్సిన బస్టాండ్‌లో ఈ స్థితి ఉండటం మానవత్వానికి మంటలు పెట్టే అంశమని పలువురు విమర్శిస్తున్నారు.

**వర్షాల కారణంగా దుర్వాసన-వ్యాధుల భయం**

వర్షాల కారణంగా చెత్త రాస్తాలోనూ, డ్రైనేజ్ చానెళ్లలోనూ నిలవడం వల్ల ప్రదేశమంతా దుర్వాసనతో దుర్మార్గమవుతోంది. దీనితో పాటు



దోమల ఉధృతి పెరిగి, డెంగ్యూ, మెదడువాపు వంటి వ్యాధుల ముప్పు కనిపిస్తోంది.

**అధికారుల నిర్లక్ష్యంపై విమర్శలు**

పరిస్థితిని పర్యవేక్షించాల్సిన స్థానిక పంచాయతీ, మునిసిపల్, రవాణా శాఖల అధికారులు పూర్తి స్థాయిలో విఫలమయ్యారని ప్రజలు ఆరోపిస్తున్నారు. బస్టాండ్‌లోకి వెళ్లేందుకు కూడా ప్రజలు వెనుకంజ వేస్తుండటంతో ప్రయాణదారులకు తీవ్ర ఇబ్బందులు తలెత్తుతున్నాయి.

**తక్షణ చర్యల కోసం డిమాండ్**

బస్టాండ్ పరిసరాల్లో శుభ్రత నిర్వహించకుండా అలసత్వం వహిస్తున్న అధికారులను వెంటనే కదిలి, బస్టాండ్‌ను శుభ్రపరిచి, పారిశుధ్యానికి ప్రాధాన్యం ఇవ్వాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. లేకపోతే పోరాటం తప్పదని హెచ్చరిస్తున్నారు.

# బాధిత కుటుంబాలకు భరోసా !

**సీఎం సహాయనిధి చెక్కులను అందజేసిన ఎమ్మెల్యే బేబినాయన**



**బొబ్బిలి బ్యూరో ఎల్లో సింగం ప్రతినిధి:**

అనారోగ్యంతో బాధపడుతున్న వారిని ఆదుకోవడమే ధ్యేయంగా ముఖ్యమంత్రి చంద్రబాబు సహాయనిధి మంజూరు చేస్తు న్నారని ఎమ్మెల్యే బేబినాయన అన్నారు. మంగళవారం బొబ్బిలి కోటలో ఎమ్మెల్యే బేబినాయన క్యాంపు కార్యాలయంలో బేత నపల్లి దేవకి రూ. 4,00,000, చింతాడ సత్య ప్రకాష్ రూ. 1,50,000, బగాది పోలయ్య రూ. 2,00,000, సతీష్ కుమార్ రూ. 3,00, 000,సుంకర సాత్విక రూ. 1,00,000 విలు వైన చెక్కులను అంద జేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పేదలకు కష్ట సమయంలో ఆర్థిక సాయం అందిస్తున్నారన్నా రు.సీఎంఆర్ఎఫ్ చెక్కుల అందుకున్న వారంతా సీఎం చంద్రబాబు కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం దేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# బాదితులను పరామర్శించిన అడిషనల్ మెజిస్ట్రేట్



**పార్వతీపురం ఎల్లో సింగం ప్రతినిధి:**

పార్వతీపురం పట్టణంలో ఇటీవల జరిగిన దీపావళి సామగ్రి పేలుడు ఘటనలో గాయపడి ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్య సేవలు పొందుతున్న వారిని అడిషనల్ జుడిషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ జె.సౌమ్య జాస్పిన్ సోమవారం పరామర్శించారు. ఈ సందర్భంగా ఆమె గాయపడిన వారితో మాట్లాడి వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రి వైద్యుల నుండి చికిత్స వివరాలు తెలుసుకొని అవసరమైన వైద్య సేవలు పూర్తి స్థాయిలో అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. గాయపడిన వారికి న్యాయ సేవా కమిటీ తరపున ధైర్యం చెబుతూ త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో న్యాయ సేవా కమిటీ సభ్యులు, ఆసుపత్రి సిబ్బంది, స్థానిక న్యాయవాదులు పాల్గొన్నారు.

# గిరిజనుల అభ్యర్థనకు వెంటనే స్పందించిన మంత్రి



**బొబ్బిలి బ్యూరో ఎల్లో సింగం ప్రతినిధి:-**

పనసభద్ర పంచాయతీ ప్రజలు మంగళవా రం మంత్రి గుమ్మిడి సంధ్యారాణి ని కలిసా రు,తమ ప్రాంతంలో ప్రతిపాదించే విద్యుత్ ప్రాజెక్ట్ రాకుండా చూడాలంటూ మంత్రి సం ధ్యారాణి వినతిపత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రజల సమస్యలను శ్రద్ధగా విన్న మంత్రి వెంటనే స్పందించి గిరిజనుల అభిప్రాయం ఎంతో ముఖ్యమైనదని అన్నారు.త్వరలోనే అం దరూ కలిసి ఒక సమావేశం ఏర్పాటు చేసి, ప్రజల నిర్ణయానుసారంగా చర్యలు తీసు కుంటామని మంత్రి సంధ్యారాణి హామీ ఇ చ్చారు. స్థానిక ప్రజలతో చర్చించి, వారందరి అభిప్రాయాలను సమీక్షించిన తరువాత మాత్రమే తుది నిర్ణయం తీసుకుంటామని మంత్రి సంధ్యారాణి తెలిపారు.

# సూళ్లూరుపేటలో దంచి కొడుతున్న జోరు వర్షం

**- లోతట్టు ప్రాంతాలన్నీ జలమయం**



**సూళ్ళూరుపేట అక్టోబర్ 21(ఎల్లో సింగం)**
సూళ్లూరుపేట పట్టణ పరిధిలో సాయి నగర్, మంగళవారం మహదేవయ్య నగర్, కోళ్ల మిట్ట బాపూజీ కాలనీ, సూళ్లూరు, వట్రపాలెం ప్రాంతాలలో గడిచిన మూడు రోజులుగా కురుస్తున్న వర్షాలకు లోతట్టు ప్రాంతాలన్నీ జలమయంగా మారాయి. ఈ నేపథ్యంలో మంగళవారం సాయి నగర్ లోని పలు ప్రాంతాలను సూళ్లూరుపేట తాసిల్దార్ పీ గోపీనాథ్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ కె చిన్నయ్య లు జలమమైన ప్రాంతాలను సందర్శించి యుద్ధ ప్రాతిపదికన మున్సిపల్ సిబ్బందితో ఆ ప్రాంతంలో నీరుని నిల్వకుండా జెసిబి లతో నీటిని తరలించే ప్రయత్నాలు మొదలుపెట్టారు. అల్ప పీడన ధోరణితో రానున్న మూడు రోజులు భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ తెలియజేయడం కారణంగా పట్టణంలో ఎటువంటి ప్రాణ, ఆస్తి నష్టాలకు తావు లేకుండా చర్యలు తీసుకుంటామని అధికారులు తెలియజేశారు.

# ఎన్ ఎస్ ఆర్ కాలనీ వద్ద రైల్వే అండర్ పాస్ ఏర్పాటు చేయండి

**- సన్నారెడ్డి దయాకర్ రెడ్డికి వినతి పత్రం అందజేసిన ఎన్ఎస్ఆర్ కాలనీ వాసులు**

**సూళ్ళూరుపేట అక్టోబర్ 21(ఎల్లో సింగం)**
నాయుడుపేట పట్టణంలోని ఎన్ఎస్ఆర్ కాలనీ వద్ద రైల్వే అండర్ పాస్ ఏర్పాటు చేయాలని ఆ కాలనీవాసులు బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సన్నాయుడు దయాకర్ రెడ్డి ను కలిసి వినతి పత్రం అందజేశారు. నాయుడుపేట పట్టణంలోని ఎన్ఎస్ఆర్ కాలనీ,



విన్నమాల గిరిజన కాలనీ వద్ద రైల్వే గేటు మరమ్మత్తుల పనులతో రైల్వే అధికారులు స్థానిక దళిత ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్నారని మంగళవారం దయాకర్ రెడ్డికు వివరించారు.తమ ప్రాంతంలో రైల్వే గేటు మూసివేయడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు తెలియజేశారు.తమ సమస్యను రైల్వే అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించాలని గ్రామస్తులు కోరారు. సానుకూలంగా దయాకర్ రెడ్డి స్పందించి వెంటనే ఆర్డీవోకు మరియు జిల్లా కలెక్టర్ కు కి ఫోన్ చేసి ఈ సమస్యని త్వరగా పరిష్కరించాలని తెలియజేశారు. అదేవిధంగా త్వరలో రైల్వే శాఖ ఆధ్వర్యంలో గ్రామసభ ఏర్పాటు చేస్తానని తెలియజేశారు అదేవిధంగా రైల్వే గేట్లను సందర్శిస్తానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తడుకు చందు, జడ వెంకటేష్ , కప్పల మునుస్వామి, దారా శేఖర్, మెండం తులసి, నారాయణ(చంటి), అశోక్, చెంచు ప్రసాద్, యువరాజు, పాల్గొన్నారు.

# వర్షాలు పడుతున్నాయి..

**మొక్కలను విరివిగా నాటుదాం : ఎం.ఈ.ఓ ఈశ్వరయ్య**

**చిట్వేల్, అక్టోబర్ 21 (ఎల్లో సింగం ప్రతినిధి)**
చిట్వేలు మండలం చిట్వేల్ టౌన్ పరిధిలో మండల విద్యాశాఖ అధికారి ఎం.ఈ.ఓ మోటు ఈశ్వరయ్య చిట్వేల్ ప్రభుత్వ కార్యాలయాల సముదాయ ప్రాంగణంలో సామాజిక కార్యకర్తలతో కలిసి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు, విద్యార్థులు విరివిగా మొక్కలు నాటాలని ఆయన పిలుపునిచ్చారు.ఈశ్వరయ్య



మాట్లాడుతూ, "వర్షాలు పడుతున్నాయి. ఇది మొక్కలు నాటడానికి అత్యంత అనువైన సమయం. ఈ సమయంలో నాటిన మొక్కలు బలమైన వేళ్లను పెంచుకొని పొడి కాలంలో కూడా నిలబెడతాయి," అన్నారు.అలాగే చెట్లు వర్షానికి దోహదపడతాయని, వృక్ష సంపద పెరిగితే వర్షపాతం కూడా పెరుగుతుందని సూచించారు. మొక్కలు పెంచడం వల్ల ఆరోగ్యం మెరుగుపడుతుందని, పర్యావరణ పరిరక్షణకు తోడ్పడుతుందని తెలిపారు.పర్యావరణ సంరక్షణలో చురుకుగా పాల్గొంటున్న సి.హెచ్.ఎస్ సేవా సంస్థ సభ్యులను మండల విద్యాశాఖ తరఫున ఆయన అభినందించారు.సంస్థ కార్యదర్శి గాడి ఇంతియాజ్ అహ్మద్ మాట్లాడుతూ, "వాతావరణ కాలుష్యం పెరగడం వల్ల ఓజోన్ పొర దెబ్బతింటోంది. భవిష్యత్తులో ఆక్సిజన్ కొరతతో ఇబ్బందులు ఎదురుకావచ్చు. అందుకే ప్రతి ఒక్కరూ మొక్కల నాటకాన్ని యజ్ఞంలా తీసుకోవాలి. ఈ వర్షాకాలం అందుకు చక్కటి సమయం," అని తెలిపారు.చెట్లు సూర్యరశ్మిని గ్రహించి కిరణజన్య సంయోగక్రియ ద్వారా రసాయన శక్తిగా మార్చుకోవడం జీవజాతుల నిలకడకు ఎంతో అవసరమని తెలిపారు. "అపోహలతో వృక్షాలను నరకకండి, వృక్షాలను సంరక్షించండి. పర్యావరణాన్ని కాపాడండి," అని ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఎం.ఈ.ఓ ఈశ్వరయ్య, సి.ఆర్.పి చంద్ర, కార్యాలయ సిబ్బంది గంగాదేవి, పెంచలయ్య, సామాజిక కార్యకర్తలు గాడి ఇంతియాజ్ అహ్మద్, షేక్ షబ్బీర్ బాషా, అష్ఫాక్ మౌలానా తదితరులు పాల్గొన్నారు.

# ఇసుక అక్రమ రవాణాను అరికట్టండి

**గెడ్డల్లోని ఇసుక స్థానిక అవసరాలకు మాత్రమే: జిల్లా కలెక్టర్ రాంసుందర్ రెడ్డి**



**విజయనగరం, అక్టోబరు 21(ఎల్లో సింగం):**
జిల్లాలో ఎక్కడా ఇసుక అక్రమ రవాణా, తవ్వకాలు జరగకుండా చూడాలని జిల్లా కలెక్టర్ ఎస్.రాంసుందర్ రెడ్డి అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్‌లో జరిగిన జిల్లా స్థాయి ఇసుక కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ, జిల్లాల్లోని చిన్నచిన్న నదులు, గెడ్డల్లో అనుమతి పొందిన థర్డ్ ఆర్డర్ రీచుల్లో దొరుకుతున్న ఇసుక ఆయా గ్రామాల అవసరాలకు మాత్రమేనని, ఇతర ప్రాంతాలకు రవాణా చేయడానికి అనుమతి లేదని ఆయన స్పష్టం చేశారు. వారికి ఇస్తున్న కూపన్లపై తప్పనిసరిగా తేది, పంచాయితీ కార్యదర్శి సంతకం ఉండాలని ఆదేశించారు. ఇలాంటి రీచుల్లో ఎక్కడా ఇసుక తవ్వకానికి మిషన్లు వాడకూడదని, వాడేవారిపై కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. ఇష్టానుసారం ఇసుక తవ్వకాలు చేయకుండా, అనుమతి పొందిన 48 థర్డ్ ఆర్డర్ ప్రదేశాల్లోనే ఇసుక తవ్వకాలు జరపాలని ఆదేశించారు.

జిల్లాలో ప్రస్తుతం ఇసుక లభ్యత, డిమాండ్‌పై సమీక్షించారు. థర్డ్ ఆర్డర్ రీచ్‌లు 48 ఉన్నాయని, రెండు స్టాకు పాయింట్ల ద్వారా నాణ్యమైన ఇసుకను శ్రీకాకుళం జిల్లానుంచి తెప్పించి అందుబాటులో ఉంచామని జాయింట్ కలెక్టర్ ఎస్.సేధుమాధవన్ వివరించారు. జిల్లాలో ఏడాదికి సుమారు 4 లక్షల మెట్రిక్ టన్నుల ఇసుక అవసరం ఉంటుందని, ఆ మేరకు అందుబాటులో ఉంచుతున్నామని గనులశాఖ డిడి సిహెచ్ సూర్యచంద్రరావు తెలిపారు. కొత్తవలసవద్ద ఇసుక స్టాక్ పాయింట్ ప్రతిపాదన పెండింగ్‌లో ఉందని చెప్పారు. రుతుపవనాలను దృష్టిలో పెట్టుకొని రూపొందించిన ఇసుక ప్రణాళికలను వివరించారు.

అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజల అవసరాలకు అనుగుణంగా ఇసుకను అందుబాటులో ఉంచాలన్నారు. త్రాగునీటి పథకాలవద్ద ఇసుక తవ్వకాలు జరగకుండా చూడాలన్నారు. థర్డ్ ఆర్డర్ రీచుల్లోని ఇసుక స్థానిక అవసరాలకు మాత్రమేనని, ఇతర ప్రాంతాలకు ఎగుమతి చేసేందుకు అనుమతి లేదని స్పష్టం చేశారు. ఈ రీచ్‌ల జాబితాను సంబంధిత తాహసీల్దార్లకు, పోలీసులకు అందజేయాలని, ఆయా చోట్ల ఇసుక తవ్వకాలు, రవాణాపై దృష్టి పెట్టాలని ఆదేశించారు. డీసిల్టింగ్ పూర్తయిన చోట, నాణ్యత తక్కువతో లభించే ఇసుకను ఫిల్లింగ్‌కు వినియోగించేలా చూడాలని సూచించారు. అదేవిధంగా అక్రమ మట్టి, గ్రావెల్ తవ్వకాలపైనా దృష్టి సారించాలని ఈ సందర్భంగా కలెక్టర్ ఆదేశించారు.

ఈ సమావేశంలో జెసి సేధుమాధవన్‌తోపాటు, మైన్స్ డిడి సూర్యచంద్రరావు, డిటిసి మణికుమార్, ఆర్‌డిఓలు డి.కీర్తి, రామ్మోహన్, ఆశయ్య, డిపిఓ మల్లికార్జునరావు, ఇరిగేషన్ ఇఇ వెంకటరమణ, పొల్యూషన్ ఇఇ సరిత, పలువురు తాహసీల్దారులు పాల్గొన్నారు.

# మహిళలపై దాడులకు చెక్ పెట్టే చట్టం అవసరం: అనిసా పాషా

**గుంటూరు, అక్టోబర్ 21(ఎల్లో సింగం)**
మహిళలపై జరుగుతున్న అత్యాచారాలను మరియు దాడులను ఆపి, స్టేషన్ లలో వాళ్ళ సమస్య లను విని వెంటనే కేసులు ఫైల్ చేసి న్యాయం కలిగించాలి. టీడీపీ మైనార్టీ నాయకురాలు, ముస్లిం సమైక్య వేదిక ఉమెన్స్ వింగ్ సలహాదారులు, ఐ హెచ్ ఆర్ సి రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు పర్యావరణ వేత్త అయిన శ్రీమతి అనిసా పాషా. మంగళవారం గుంటూరు ఎమ్మెల్యే శ్రీ నాసిర్ అహ్మద్ గారిని శ్రీమతి అనిసా పాషా గారు మర్యాద పూర్వకంగా కలిసి వివిధ రకాలైన మహిళా సమస్యలపై చర్చించడం జరిగింది.మహిళా సమస్య పై తన పోరాటం లో అవసరమైనప్పుడు తన సహాయ సహకారాలు అందించాలని కోరారు.దానికి నాసిర్ అహ్మద్ గారు సానుకూలంగా స్పందించి తన సహయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని తెలిపారు.
అలాగే శ్రీమతి అనిసా పాషా ఎమ్మెల్యేతో మాట్లాడి ఒక మహిళ తనకు అన్యాయం జరిగిందని స్టేషన్ కు వెళ్ళినప్పుడు,చట్టం తనకు



అండగా నిలబడి కేసు నమోదు చేసి తనకు న్యాయం జరిగేలా ప్రతి నియోజకవర్గ ఎమ్మెల్యేలందరూ ఈ విషయాన్ని ప్రభుత్వ దృష్టి కి తీసుకొని వెళ్ళి ఒక బలమైన చట్టం మరియు వ్యవస్థ ను తీసుకోని వచ్చేల చెయ్యాలని తెలిపారు.తర్వత అనీసా పాషా మాట్లాడుతూ ఈ విషయం మీద త్వరలో తను వివిధ నియోజకవర్గాల ఎమ్మెల్యే లను కలిసి ఈ విషయం పై చర్చిస్తానని తెలిపారు.

# జోరు వర్షంలోనూ, పండుగ సమయంలో కొనసాగుతున్న రుయా కార్మికుల పోరాటం.

**- 11వ రోజుకు చేరుకున్న నిరసన దీక్షలు**

**తిరుపతి (ఎల్లో సింగం)**
రుయా ఆసుపత్రిలో పద్మావతి కంపెనీ భాస్కర్ నాయుడు తొలగించిన 50 మంది కార్మికులను గత 11 రోజులుగా సిఐటియు ఆధ్వర్యంలో నిరసన దీక్షలు చేపడుతున్నారు. నిన్నటి నుంచి కుండపోతు వర్షం ఎడతెరపి లేకుండా కురుస్తున్న పండుగ పూట కుటుంబాన్ని వదిలి తమ ఉద్యోగం తమకు కావాలని వర్షంలో తడుస్తూనే నిరసన తెలుపుతున్నారు.




అన్యాయంగా తొలగించినటువంటి కార్మికులను విధుల్లోకి తీసుకోవాలని. గత 20 సంవత్సరాలుగా పనిచేస్తున్న కార్మికులను వీధుల పాలు చేయడం సమంజసం కాదని రుయా యాజమాన్యం, జిల్లా కలెక్టర్ రుయా ఆసుపత్రి చైర్మన్ కూడా ఆయనే కాబట్టి వెంటనే జోక్యం చేసుకొని కార్మిక చట్టాన్ని ఉల్లంఘించి ఏకపక్షంగా తను ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్న తీరును ఖండించి నిరుపేదలు, నిమ్న కులాలకు చెందినటువంటి వారిపట్ల అధికారులు సానుకూలంగా వ్యవహరించి వెంటనే వారి ఉద్యోగాలు వారికి ఇప్పించి వారిని యధాతథంగా కొనసాగించాలని రుయా ఆసుపత్రి కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ గౌరవాధ్యక్షులు కే వేణుగోపాల్ కోరారు. కరోనా సమయంలో అందరూ భయపడుతున్న సమయంలో ప్రాణాలకు తెగించి ఈ కార్మికులే పని చేశారని. 220 మంది పనిచేయాల్సిన చోట కేవలం 120 మంది పనిచేస్తున్నప్పుడు కూడా ఒక్కొక్కరు 10 వార్డులు పనిచేశారని. అనుభవం పనిచేయగల సామర్థ్యం ఉన్న కార్మికులను పనిచేయించుకోవాలి తప్ప ఈ రకంగా అర్ధాంతరంగా తొలగించడం సరైన విధానం కాదని తెలిపారు.
ఈ కార్యక్రమంలో లక్ష్మమ్మ బి రాణి వై లక్ష్మమ్మ ఎస్ బి బి సుబ్రహ్మణ్యం రామ్మూర్తి లక్ష్మీదేవి కే లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు కే వేణుగోపాల్ రుయా ఆసుపత్రి కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ గౌరవాధ్యక్షులు.